



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 99 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 01 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


### ద్రాక్షారామంలో శివలింగం ధ్వంసం ఘటన..

## నిందితుడి అరెస్ట్



ద్రాక్షారామ, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రసిద్ధ పంచారామ క్షేత్రమైన ద్రాక్షారామంలో శివలింగాన్ని ధ్వంసం చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతడిని తోటపేటకు చెందిన శీలం శ్రీనివాస్‌గా గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మిగతా 2లో

## ఏపీలో 3 మున్సిపాలిటీల గ్రేడ్ పెంపు



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రంలో 3 మున్సిపాల్టీల గ్రేడ్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీసత్యసాయి జిల్లాలోని కదిరి మున్సిపాలిటీ హెూదా పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చింది. స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న కదిరి మున్సిపాలిటీ హెూదాను సెలక్షన్ గ్రేడ్‌కు పెంచారు. గడచిన రెండేళ్లలో మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలను పరిగణనలోకి మిగతా 2లో

## పర్యాటకుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్

### మంత్రి కందుల దుర్గేశ్



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : 2026లో ఆంధ్రప్రదేశ్ పర్యాటకుల గమ్యస్థానంగా మారుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రంలో మిగతా 2లో



### పీఎం శ్రీ పథకంపై రాష్ట్ర ప్రభుత్వాలు

## ప్రత్యేక దృష్టి సారించాలి

### ప్రధానమంత్రి నరేంద్రమోడీ

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : పియం శ్రీ(ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా)పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ద ృష్టి సారించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు.వివిధ జాతీయ ప్రాజెక్టులు,పియం శ్రీ తదితర అంశాలకు సంబంధించి బుధవారం ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ప్రగతికి సంబంధించి 50వ వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందరరేగా పియం శ్రీ పథకం గురించి ప్రధాని మోడి మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకమైన పియం శ్రీ ని విజయవంతంగా అమలు చేయడం ద్వారా పాఠశాలలను ఆధునీకీకరించి,నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020కి అనుగుణంగా నమూనా పాఠశాలలుగా తీర్చిదిద్దడమే దీని ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దీని కింద పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్యను అందించడంపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు.వ ుఖ్యంగా ప్రాథమిక విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం,ఆధునిక వసతులు కల్పించడం ముఖ్య లక్ష్యంగా పేర్కొన్నారు.ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60%,రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు సమకూర్చడం జరుగుతోందన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి అభివ ృద్ధి చేయడంతో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, మిగతా 2లో

### గిరిజన మహిళలకు పవన్ కళ్యాణ్

## నూతన సంవత్సర కానుక

- సికిల్ సెల్ ఎనేమియా బాధితుల కోసం అరకులో బ్లడ్ బ్యాంకు
- పవన్ కళ్యాణ్ చొరవతో దాతల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా బ్లడ్ బ్యాంక్ భవనం నిర్మాణం
- కురిడీ మాటా మంతిలో సమస్యను ఉపముఖ్యమంత్రికి వివరించిన గిరిజన మహిళ
- వైద్య నిపుణుల సూచనలతో బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు సన్నద్ధం



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : నూతన సంవత్సరంలో మన్యం ప్రాంత గిరిజనులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక కానుక ప్రకటించారు. గిరిజన మహిళలను గర్భస్రావాలు, రక్తహీనత నుంచి రక్షించేందుకు అరకులోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బ్లడ్ బ్యాంక్ భవనం ఏర్పాటు చేయనున్నారు. ఏప్రిల్ నెలలో అడవితల్లి బాట కార్యక్రమం ప్రారంభోత్సవానికి వెళ్లిన సందరరేలో కురిడీ గ్రామంలో పవన్.. గిరిజనులతో మాటా మంతి నిర్వహించారు. అప్పుడు.. ఓ మహిళ రక్తహీనత కారణంగా గిరిజనులు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలను పవన్ ద ృష్టికి తీసుకువచ్చారు. జన్యుపరంగా వచ్చే సికిల్ సెల్ ఎనేమియా రుగ్మత గరిణీల ఉసురు తీస్తోందని వివరించారు. సమస్యకు పరిష్కారం చూపుతానని డిప్యూటీ సీఎం మాటిచ్చారు. ఆ మేరకు సికిల్ సెల్ ఎనేమియా నివారణపై వైద్య నిపుణులతో చర్చించారు. వారసత్వంగా వచ్చే ఈ వ్యాధి మిగతా 2లో

### పోలవరం ప్రాజెక్టులో 18నెలల్లో

## 13 శాతం పనులు పూర్తి చేశాం..

నిర్వాసితులకు ఏడాదిలోనే 1894 కోట్లు విడుదల చేశాం.. - జనవరి మొదటి వారంలో వెలిగొండ పనులను పరిశీలిచనున్న సిఎం

జలవనరుల శాఖ సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు



విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ : పోలవరం పనుల పురోగతిని కళ్ళుండి చూడలేని కబోదిలా వైఎస్ఆర్సిపి పార్టీ తయారైందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దుయ్యబట్టారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్సీపి కరపత్రిక సాక్షిలో పోలవరం పనుల పురోగతిపై విమర్శలు చేయడం దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ళు అధికారం ఇస్తే 2 శాతం పనులు మాత్రమే చేయగలిగారని, అలాంటప్పుడు, ఆపార్టీ పోలవరం పనుల గురించి మిగతా 2లో

## హిజాబ్ వివాదం..

### విధుల్లో చేరని డాక్టర్ నుస్రత్ పర్వీన్



విశ్వం వాయిస్ న్యూస్ : ఇటీవల బిహార్‌లో జరిగిన ఉద్యోగ నియామక పత్రాల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఓ వైద్యురాలి హిజాబ్‌ను తొలగించడంపై వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఆ ఘటనతో ఇబ్బంది పడిన వైద్యురాలు నుస్రత్ పర్వీన్ ఇంకా విధుల్లో చేరలేదని స్థానిక అధికారులు వెల్లడించారు. నియామక పత్రాలు అందుకున్న వైద్యులు పోస్టింగ్‌లో చేరడానికి ఇచ్చిన డెడ్‌లైన్ నేటితో ముగుస్తుందని.. సబల్‌పూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విధుల్లో చేరాల్సిన ఆమె నుంచి ఎటువంటి సమాచారం లేదని అధికారులు వెల్లడించారు. ఈ రోజు మిగతా 2లో

### ఆలయాల్లో అపచారం జరిగితే

## ఉపేక్షించం..

### మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి



ఆత్మకూరు, విశ్వం వాయిస్ న్యూస్ : ఆలయాల్లో తప్పులు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మిగతా 2లో




(మొదటిపేజీ తరువాయి)

## పియం శ్రీ పథకంపై రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలి

డిజిటల్ విద్య, మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా నాణ్యమైన విద్య అందించడం ఎన్ఇపి-2020 (జాతీయ విద్యా విధానం) అమలులో భాగంగా విద్యార్థుల్లో స ృజనాత్మకత, నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని ప్రధానమంత్రి మోడి స్పష్టం చేశారు. డిజిటల్ మరియు గ్రీన్ స్కూల్స్ అభివ ృద్ధి స్మార్ట్ క్లాసులు, డిజిటల్ ల్యాబ్స్ ఆధునిక సైన్స్ ల్యాబ్స్, లైబ్రరీలు,క్రీడలు,ఆర్ట్స్,వోకేషనల్ ఎడ్యుకేషన్ ను మెరుగు పర్చడం జరుగుతుందన్నారు. పర్యావరణ అనుకూల సదుపాయాలు (సోలార్, నీటి సంరక్షణ),విద్యార్థుల హోలిస్టిక్ డెవలప్మెంట్. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపికైన పాఠశాలలను పియం శ్రీ స్కూల్స్ గా అభివ ృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఈ పథకం వల్ల విద్యా ప్రమాణాల మెరుగుదల,గ్రామీణ పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సమాన అవకాశాలు లభిస్తాయని ప్రధాని మోడి స్పష్టం చేశారు. అంతేగాక భవిష్యత్ కు అవసరమైన నైపుణ్యాల అభివ ృద్ధికి ఈ పియం శ్రీ పథకం ఎంతగానో దోహదం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడి పేర్కొన్నారు. ఈ వీడియో సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పియం శ్రీ పథకం కింద 935 పాఠశాలలు ఎంపిక కాగా వాటిని అన్ని విధాలా మెరుగైన రీతిలో అభివ ృద్ధి చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన, డిజిటల్ సాంకేతికతతో కూడిన విద్యను అందించడం జరుగుతోందన్నారు. ఈపథకం కింద ఎంపిక చేసిన పాఠశాలలన్నిటికి పక్కా భవనం,విద్యుత్ సరఫరా ఉండేలా చూడడంతో పాటు బాలికలు, బాలురకు వేరువేరు మరుగుదొడ్లు,సురక్షితి మంచినీటి సౌకర్యం,ప్రత్యేక హ్యాండ్ వాషింగ్ సౌకర్యం,గ్రంధాలయం,క్రీడా పరికరాలు వంటివి ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అదే విధంగా ఇంటర్నెట్,కంప్యూటర్ ల్యాబ్, ప్లే గ్రౌండ్, ఉపాధ్యాయులు, విద్యార్థులకు గుర్తింపు కార్డులు జారీ చేసి వారి హాజరును చైల్డ్ ట్రాకింగ్ సాఫ్ట్ వేర్ ద్వారా ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించడం వంటి ఏర్పాట్లు చేయడం జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలో పియం శ్రీ పథకాన్ని విజయవతంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని ప్రధానికి సిఎస్ విజయానంద్ వివరించారు. ఈవీడియో సమావేశంలో ఎస్పిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ద్రాక్షారామంలో శివలింగం ధ్వంసం ఘటన..

## నిందితుడి అరెస్ట్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా వెల్లడించారు. డ్రైనేజీ వివాదం నేపథ్యంలో ఆలయ సిబ్బందిని ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశంతో నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తెలిపారు. డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో ఉత్తర గోపురం సప్తగోదావరి ఒడ్డున ఉన్న కపాలేశ్వర స్వామి లింగాన్ని సోమవారం అర్ధరాత్రి నిందితుడు ధ్వంసం చేశాడు. మంగళవారం ఉదయం స్థానికులు చూడటంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ హుటాహుటిన వచ్చి ధ్వంసమైన శివలింగాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు ఆధారాలు సేకరించారు. ఘటన జరిగిన చోట సీసీ కెమెరాలు లేకపోవడంతో చుట్టు పక్కల ఉన్న కెమెరాల ఫుటేజీని విశ్లేషించారు. ఈ క్రమంలో నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధ్యులను చట్టం ముందు నిలబెట్టాలని ఆదేశించారు. మంత్రి ఆనం స్పందిస్తూ.. ధ్వంసమైన చోట ఇప్పటికే వేద పండితుల సమక్షంలో కొత్త శివలింగాన్ని పునఃప్రతిష్ఠించామని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. మరోవైపు, ఈ ఘటనను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఖండించారు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి, హిందూ ధర్మంపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఏపీలో 3 మున్సిపాలిటీల గ్రేడ్ పెంపు

తీసుకుని హోదా పెంచారు. గ్రేడ్-1లో ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్ కు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. 2022 నుంచి మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలు సంత ృప్తికరంగా ఉండటంతో హోదా పెంచాలని నిర?యించి నోటిఫికేషన్ జారీ చేసింది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీ హోదా గ్రేడ్ 3 నుంచి గ్రేడ్-1కు పెంచుతూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మున్సిపాలిటీకి 2021 నుంచి వచ్చిన ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని హోదా పెంపు నిర?యం తీసుకున్నారు. హోదాల పెంపు ఇవాళ్టి నుంచే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు పురపాలక పట్టణాభివ ృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## పర్యాటకుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్

కళలు, సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని.. వాటికి పునరుజ్జీవం వస్తుందని తెలిపారు. సినిమాటోగ్రఫీలో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికామని, సామాన్యులకు సినిమాను చేరువ చేసేందుకు రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివ ృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 2026లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు, అభివ ృద్ధి పనులను ప్రజలకు చేరవేసేందుకు ప్రజలందరి దీవెనలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ప్రతి పేదవాడి ఇంటా సుఖసంతోషాల వెలుగులు నిండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివ ృద్ధి పథంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి కందుల దుర్గేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గిరిజన మహిళలకు పవన్ కళ్యాణ్

## నూతన సంవత్సర కానుక

తీవ్రత రక్తమార్పిడి ద్వారా తగ్గించే అవకాశం ఉందన్న వారి సూచన మేరకు అక్కడ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని నిర?యించారు. నూతన సంవత్సర కానుకగా బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణం చేపట్టనున్నట్లు పవన్ ప్రకటించారు. ఈ బ్లడ్ బ్యాంకు భవనంలో అవసరాలకి అనుగుణంగా రక్తం నిల్వ చేసుకునేందుకు అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు. దీనికి సంబంధించిన నిధులను పవన్ కల్యాణ్, మరికొందరు దాతలు సమకూర్చనున్నారు. త్వరలోనే భవనం నిర్మించి అరకు ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానిస్తామని పవన్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 1,500 మంది సికిల్ సెల్ ఎనేమియా బాధితులకు డిప్యూటీ సీఎం నిర?యం ఉపశమనం కలిగించనుంది.

పోలవరం ప్రాజెక్టులో 18నెలల్లో

## 13 శాతం పనులు పూర్తి చేశాం..

మాట్లాడటం, విమర్శలు చేయడం విడ్డూరం కాకపోతే మరి ఏమిటన్నారు. 2014 -19 హాయంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోలవరం పనులు72 శాతం పూర్తయిన విషయాన్ని మంత్రి రామానాయుడు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 13 శాతం పూర్తి చేయగలిగామన్నారు. మొత్తంగా చూస్తే పోలవరం ప్రాజెక్టు పనులు 87 శాతం పూర్తి అయినట్లు మంత్రి వివరించారు. పోలవరం పనులు పరుగులు పెడుతున్న విషయాన్ని ఆయన వివరించారు. 2027 సంవత్సరం చివరికి ఈ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష పర్యవేక్షణ, శ్రద్ధాసక్తులతో ఈ ప్రాజెక్టు నిర్దేశిత గడువు కంటే ముందుగా, అంటే 2027 గోదావరి పుష్కరాలు నాటికి పూర్తిచేయాలని ఆయన సూచించినట్లు చెప్పారు. వాస్తవాలు ఇలా ఉండగా, పోలవరం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తవుతుందో, అసలు పూర్తవుతుందో లేదో చెప్పలేమని అసెంబ్లీ సాక్షిగా చేతులెత్తేసిన వైయస్సార్సీపి ప్రభుత్వం హయాంలోని ఇరిగేషన్ మంత్రులు, సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రి జగన్ ఈరోజు మాట్లాడటానికి అనర్హులన్నారు. నాడు కేంద్రం రియంబర్స్ చేసిన 3,000 కోట్ల నిధులను మళ్లించేసి, పోలవరాన్ని ముంచేసిన ఘనుడు జగన్ అని హేళన చేశారు. జగన్ విధ్వంసం చేసిన డయాఫ్రమ్ వాల్ స్థానే నిర్మిస్తున్న కొత్త డయాఫ్రం వాల్ 1032 మీటర్లు, అంటే 83% నేటికీ పూర్తి చేయగలిగామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక సంవత్సరంలోనే నిర్వాసితులకు ఏడాదిలోనే 1894 కోట్లు విడుదల చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి 2026 లో అనకాపల్లి వరకు నీరు ఇవ్వబోతున్నట్లు నిమ్మల చెప్పారు. అలాగే రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పనుల పురోగతిని ఆయన వివరించారు. 2026 సీజన్ మొదలయ్యే నాటికి వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసే లక్ష్యంతో తమ శాఖ పనిచేస్తుందన్నారు. జనవరి మొదటి వారంలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టును సందర్శిస్తారని ఆయన చెప్పారు. రూ456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులు చంద్రబాబు ప్రారంభిస్తారన్నారు. అలాగే రాయలసీమలోని హంద్రీనీవా, ఉత్తరాంధ్రలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టు లు నిరీ?త కాల అవధిని నిర?యించుకుని పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం క ృత నిశ్చయం తో ఉందని జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి పాల్గొన్నారు.

ఆలయాల్లో అపచారం జరిగితే

## ఉపేక్షించం..

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. "కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపుల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వస్తువులు పెట్టిన విషయమై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించాం. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసినవారిని వదిలిపెట్టం. సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు రావడాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ఆలయ ప్రసాదం కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించాం. ఇప్పటికే ఎఫ్ఐఆర్‌ను నమోదు అయింది. ఆలయాల పరిరక్షణ, సామాన్య భక్తుల భద్రత కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. గతంలో ఎన్నడూ లేని విధంగా ముక్కోటి ఏకాదశి రోజున దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారు" అని మంత్రి తెలిపారు.

## హిజాబ్ వివాదం..

రిపోర్టు చేయకపోతే ఆమె అపాయింట్‌మెంట్‌ను రద్దు చేయాల్సి ఉంటుందన్నారు. కాగా హిజాబ్ వివాదం తర్వాత పర్వీన్ కుటుంబం పట్నా నుంచి కోల్‌కతాకు మారినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇటీవల పట్నాలో జరిగిన ఓ కార్యక్రమంలో నుస్రత్ పర్వీన్ అనే వైద్యురాలికి నీతీశ్ ఆయుష్ సర్టిఫికెట్‌ను అందజేశారు. సర్టిఫికెట్‌ను చేతికిచ్చిన ఆయన.. డాక్టర్ ముఖంపై ఉన్న హిజాబ్‌ను కొంతమేర తొలగించారు. సీఎం చర్యకు మహిళ స్పందించనప్పటికీ.. నిశ్చేష్టురాలై చూస్తూ ఉండిపోయింది. ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారడంతో.. పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు నీతీశ్ చర్యను తీవ్రంగా ఖండించారు.

ఫ్లెమింగో ఫెస్టివల్ -2026ను

## అత్యంత ప్రజారంజకంగా నిర్వహించాలి

### ఫ్లెమింగో ఫెస్టివల్‌ను పండుగ వాతావరణంలో చేపడుతాం : కలెక్టర్ వెంకటేశ్వర్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**సూళ్లూరుపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ - 2026 ను అత్యంత ప్రజారంజకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సూళ్లూరుపేట లోని స్థానిక టీవీ ఆర్ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఫ్లెమింగో ఫెస్టివల్-2026 నిర్వహణపై కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మరియు జూ క్యూరేటర్ సెల్వం, సూళ్లూరుపేట శ్రీకాళహస్తి ఆర్ డి ఓ లు కిరణ్మయి, భాను ప్రకాష్ రెడ్డి,పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్, డిఎస్పీలతో కలిసి కోఆర్డినేషన్ మీటింగు ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ... జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ -2026ను విన్నూతంగా అందరిని ఆకర్షించేలా, ప్రజారంజకంగా నిర్వహించాలన్నారు. ఈ ఫెస్టివల్ నిర్వహణపై ప్రత్యేక ఫ్లెమింగ్ ఫెస్టివల్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత సంవత్సరం మూడు




రోజులపాటు ఫ్లెమింగ్ ఫెస్టివల్‌ని జరుపుకోవడం జరిగిందని ఈ సంవత్సరం రెండు రోజులు పాటు ఏడు ప్రాంతాలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సూళ్లూరుపేట, నేలపట్టు, బి వి పాల్యం, అటకానితిప్ప, ఇరుకుం ఐలాండ్ ,శ్రీ సిటీ, ఉబ్బలమడుగు జలపాతం తదితర ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ముఖ్య వేదిక ఉంటుందని, వివిధ స్టాల్స్ , సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్ చాలా పెద్ద కార్యక్రమని, అందుకు తగ్గ అన్ని ఏర్పాట్లు ఎలాంటి లోటు పాట్లు లేకుండా చేపట్టాలన్నారు. గత సంవత్సరం ఫ్లెమింగో ఫెస్టివల్ ను విజయవంతం చేయడం జరిగిందని ఈ సంవత్సరం కూడా రాజకీయ నాయకులు, మీడియా సహకారంతో విజయవంతంగా జరిగేలా సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అందుకు తగిన విధంగా అన్ని శాఖలు తమ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు..బీవి పాలెంలో అడ్వెంచర్ ఈవెంట్స్, ఏరో స్పోర్ట్స్, హార్ట్ ఎయిర్ బెలూన్స్ ప్లాన్ చేస్తున్నామన్నారు. ఇరుకం నందు బోటింగ్ ఏర్పాటుతో పాటు లైఫ్ జాకెట్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ పర్యాటక ప్రాంతాలలో అవసరమైనరోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని అటకాని తిప్ప పర్యాటక ప్రాంతం వద్ద వ్యూ పాయింట్స్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. జనవరి, 2026 10, 11 వ తేదీలో జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్ ను పండుగ వాతావరణంలో చేపడుతామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. గతంలో నిర్వహించిన ఉత్సవాన్ని అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని అదే రీతిలో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ను అధికారులందరూ అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విజయవంతం చేయాలన్నారు. నేలపట్టు,బీవీ పాలెం వద్ద మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో కూటమి ప్రభుత్వ పాలన

### 18 నెలల కాలంలో హామీలన్నీ నెరవేర్చాం - అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపు
### చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి వెల్లువ - ఓర్వలేకపోతున్న జగన్, వైసీపీ నాయకులు
### మోదా పంచాయతీలో సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి సవిత

**పరిగి/శ్రీసత్యసాయి, విశ్వం వాయిస్ న్యూస్ :** మా ప్రభుత్వం నిబద్ధతతో పాలిస్తోందని, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. సీఎం చంద్రబాబు పాలనపై ప్రజలంతా సంత ృప్తి వ్యక్తంచేస్తున్నారని, కాని జగన్, ఆయన పార్టీ నాయకులు మాత్రం విషం కక్కుతున్నారని మండిపడ్డారు. రప్పా...రప్పా... అంటూ రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారి బెదిరింపులకు భయపడే వారెవరూ లేరని అన్నారు. దౌర్జనాలు, బెదిరింపులకు పాల్పడేవారిపై చట్టం తన పని తాను చేసుకుంటూ పోతోందని స్పష్టంచేశారు. పరిగి మండలం మోదా పంచాయతీలో బుధవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఆమె స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ప్రతి నెలా ఒకటో తేదీన రంఛన్ గా పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఒకటో తేదీన పండుగగాని, ఆదివారంగాని వస్తే ముందురోజే పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. గురువారం నూతన సంవత్సరం సంబరాలను ద ృష్టిలో పెట్టుకుని ముందురోజే నేడు(బుధవారం) పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వ నిబద్ధతకు పెన్షన్ల పంపిణీ ఓ నిదర్శనమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 63.12 లక్షల మందికి రూ.2,743 కోట్లను సామాజిక పెన్షన్ల రూపంలో అందజేస్తున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో 2.63 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు రూ.115.51 కోట్లు, పరిగి మండలం మోదా పంచాయతీలో 1289 మందికి రూ.56 లక్షలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రతి హామీని, సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేశామన్నారు.

**బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టం ఉక్కుపాదం**

సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం 18 నెలలో కాలంలో సంక్షేమం, అభివ ృద్ధిని పరుగులు పెట్టిస్తోందని మంత్రి సవిత తెలిపారు. సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న పాలనపై ప్రజల్లో సంత ృప్తి వ్యక్తమవుతోందన్నారు. ఎక్కడికెళ్లినా కూటమి నాయకులకు, కార్యకర్తలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అయితే, జగన్, ఆయన పార్టీ నాయకులు మాత్రం రాష్ట్రంలో జరుగుతున్న అభివ ృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. చంద్రబాబు ప్రభుత్వంపై విషం కక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో శాంతి సామరస్యాలు దెబ్బతినేలా రప్పా...రప్పా...అంటూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. బెదిరింపులకు, దౌర్జన్యాలకు పాల్పడే వారిపై చట్టం తన పని తాను చేసుకుంటూ పోతూ ఉక్కుపాదం మోపుతోందన్నారు.

**ఇంటింటికీ వెళ్లి... ఆప్యాయంగా పలుకరించి...**

అంతకుముందు మోదా పంచాయతీలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులతో కలిసి మంత్రి సవిత లబ్ధిదారుల ఇళ్లకు పెన్షన్లు అందజేశారు. లబ్ధిదారులను ఆప్యాయంగా పలుకరిస్తూ, కుటుంబం కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. 18 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివ ృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాటకు కట్టుబడుతూ సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు అండగా నిలవాలని లబ్ధిదారులను మంత్రి సవిత కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను ఖండించిన యూకే

**విశ్వం వాయిస్ న్యూస్ :** బంగ్లాదేశ్‌లో హిందువులకు వ్యతిరేకంగా కొనసాగుతోన్న దాడులపై యూకే ప్రధాని కీర్ స్టార్మర్ ఆందోళన వ్యక్తం చేశారు. మైనారిటీలైన దీపూ చంద్రదాస్, అమృత్ మండల్, బజేంద్ర బిశ్వాస్‌ల హత్యలను ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. దీపూ హత్య కేసులో బంగ్లాదేశ్ పోలీసులు ఇప్పటికే 12 మందిని అరెస్టు చేయడాన్ని.. ఆ దేశంలో అన్నివర్గాల భద్రతకు ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ప్రజల మత స్వేఛ్ఛ, విశ్వాసాలను కాపాడటానికి యూకే ప్రభుత్వం కట్టుబడి ఉందని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు. నవంబర్‌లో తమ మంత్రి జెన్నీ చాప్‌మన్.. యూనస్‌ను కలిసిన సమయంలో కూడా బంగ్లాలో మైనారిటీల రక్షణ అంశాన్ని లేవనెత్తినట్లు తెలిపారు. పౌర, మానవ హక్కులను రక్షించడంలో.. అవినీతిని ఎదుర్కోవడంలో బంగ్లాదేశ్‌కు బ్రిటన్ మద్దతు కొనసాగిస్తుందని హామీ ఇచ్చారు. బంగ్లాదేశ్‌లో కొనసాగుతోన్న అల్లర్ల వేళ ఒక వర్గానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశాడన్న ఆరోపణలతో ఇటీవల 25 ఏళ్ల దీపూ చంద్రదాస్ అనే హిందూ వ్యక్తిపై అల్లరిమూకలు దాడి చేసి, హత్య చేశాయి. మరో ఘటనలో డబ్బు వసూళ్లకు పాల్పడుతున్నాడనే ఆరోపణలతో అమ ృత్ మండల్ అనే మైనారిటీ వ్యక్తిని గ్రామస్థులు కొట్టి చంపారు. మంగళవారం బజేంద్ర బిశ్వాస్ అనే మరో హిందువుని అతడి సహోద్యోగి తుపాకీతో కాల్చి చంపాడు. హిందువులపై వరుసగా జరుగుతున్న దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

### అనుమతి ఉన్న వైసిపి బిసి నాయకుల ఫ్లెక్సీల

# తొలగింపుపై వివాదం

## ప్రింటింగ్ వేయించి మరి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన మున్సిపల్ సిబ్బంది









**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఉదయం హడావిడిగా తొలగించడం వివాదాస్పదమైంది. ఈ చర్యను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకులు ముఖ్యంగా శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన నేతలు కట్టిన ఫ్లెక్సీలను తొలగించడం పై తీవ్రంగా వ్యతిరేకించారు. స్థానిక వైసీపీ నాయకులు పెట్టిన ఫ్లెక్సీలను కావాలనే లక్ష్యంగా చేసుకొని మున్సిపల్ సిబ్బంది ట్రాక్టర్ సాయంతో దౌర్జన్యంగా తీసేయాలని ప్రయత్నించారని ఆరోపించారు. స్థానిక నాయకులు అడ్డు కొని సిబ్బందిని ప్రశ్నించగా కమిషనర్ ఆదేశాల మేరకు ఇలా చేస్తున్నామని వారు సమాధానమిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో ఉన్న కమీషనర్‌నీ బిసి నాయకులతో కలసి టేకుమూడి శ్రీను కలిసి ప్రశ్నించగా ఎలాంటి అనుమతులు లేవని, పర్మిషన్ లేకుండా ఫ్లెక్సీలు పెట్టారని పొంతన లేని సమాధానాలు ఇచ్చారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన నాయకులు మున్సిపల్ కార్యాలయంలో లిఖితపూర్వక ముందస్తు అనుమతులను చలానా చెల్లించి గత డిసెంబరు నెల 29న 12/2025-26/ 12661 గల రసీదు తీసుకున్నామని తెలిపారు. మీరు చలానా కట్టారని నాకు ఎలా తెలుస్తుందనటం కమిషనర్ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని వాపోయారు. మున్సిపాలిటీలో ఏమి జరుగుతుందో కూడా తెలియని స్థితిలో కమిషనర్ ఉన్నారనీ బిసి నాయకులు ఆరోపించారు. అనుమతులున్న బీసీల ఫ్లెక్సీలు తొలగించిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కమిషనర్ కి ఫోన్ చేసి ఫ్లెక్సీల వివాదంపై సమాచారం అడుగుగా పొంతన లేని సమాధానం చెప్పిన కమిషనర్ ని తోట తనదైన శైలిలో అడుగగా కింద స్థాయి ఉద్యోగులకు హుటాహుటిన కమీషనర్ ఆదేశాలు జారీ చేసి మళ్లీ కొత్త ఫ్లెక్సీలు అదే స్థలాల్లో సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించి కట్టించడం జరిగిందని తెలిపారన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి కావాలని ఒకే పార్టీకి కొమ్ము కాస్తూ ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, అభివృద్ధి లో ముందుకు వెళ్తున్న పురపాలక సంఘంలో ఉన్నతాధికారిగా ఉన్న కమీషనరు రెడ్ బుక్ రాజకీయ కోణంలో ఆలోచనలు చేయడం పట్ల పురప్రజలు బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజా నాయకులు ఈ చర్యలను ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నారని టేకుమూడి శ్రీను తెలిపారన్నారు. స్థానికంగా మండపేట పట్టణ లో ఈ ఘటన చర్చనీయాంశమైంది.

# అర్హులైన పేదలందరికీ పెన్షన్ అందించే విధంగా కూటమి ప్రభుత్వం కృషి

## 16వ డివిజన్ వాంబే గృహాల వద్ద పెన్షన్ పంపిణీ - పెన్షన్‌లు అందిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** అర్హులైన పేదలందరికీ పెన్షన్ అందించే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. బుధవారం ఉదయం 16వ డివిజన్ వాంబే గృహాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో ఒకటైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోందని రేపు ఒకటవ తారీకు సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని, ఈరోజు తెల్లవారుజాము నుండే రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో లబ్ధిదారులకు ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ప్రక్రియ ప్రారంభమైందని, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ద్వారానే సంక్షేమం,అభివృద్ధి వస్తాయని చెప్పడానికి ఇది కేవలం ఒక ఉదాహరణ మాత్రమేనని రానున్న రోజుల్లో రాష్ట్ర భవిష్యత్తుకు, రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని గోరంట్ల అన్నారు. ఈరోజు రూరల్ నియోజకవర్గానికి సంబంధించి రూరల్ మండలం, కడియం మండలం, వార్డులు కలిపి 58 మంది లబ్ధిదారులకు ఈనెల నుండి నూతన పెన్షన్లు అందిస్తున్నామని అన్నారు. ప్రతి పేదవాడికి న్యాయం చేకూరే విధంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, రాష్ట్రంలో 65 లక్షల మందికి 24 రకాల పెన్షన్లు అందిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి ప్రభుత్వం ముందుకెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, ఏడాకుల వెంకటేశ్వరరావు, కుంచె హనుమంతరావు, చలమూరి సత్యనారాయణ, సుబ్బయమ్మ, కుంచె కుమారి, వాసుపల్లి అనంతలక్ష్మి, కన్నూరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చెయ్యాలి - ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేవీపట్నం మండలం పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్ చేశారు. ఏపీ ఆదివాసీ జేఏసీ ఆదివాసీ దేవీపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా సాగిన ఆదివాసీ సత్యగ్రహ యాత్రలో ఏపీ ఆదివాసీ రాష్ట్ర వైఎస్ చైర్మన్ తెల్లంశేఖర్,రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు, మడకం బంగారుబాబు లతో కలసి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు ఇచ్చిన హామీ ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చెయ్యాలని,2025 మెగా డీఎస్సీలో రాజ్యాంగ విరుద్ధంగా నియమించిన నాన్ ట్రైబల్స్ టీచర్స్ ను మైదాన ప్రాంతాలకు పంపించాలని,ఆ పోస్టుల్లో స్థానిక ఆదివాసీ పట్టాభద్రులతో భర్తీ చేయాలని,షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలన సౌలభ్యం రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసిన పోలవరం జిల్లాలో పోలవరం షెడ్యూల్డ్ ప్రాంతాన్ని చేర్చి జిల్లాకు కారం తమన్న దొర పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. పై మూడు ప్రధాన డిమాండ్లతో నవంబర్ 9 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాల్లో చేపట్టిన ఆదివాసీ సత్యగ్రహ యాత్ర పోలవరం ప్రాంతాలలో పర్యటించి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని పోలవరం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయబద్ధంగా శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించి సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్ చేశారు. దేవీపట్నం మండలంలోని డి.రావిలంక,పరగసాని పాడు,బోడిగూడెం,గుబ్బలం పాలెం,చిన్న రమణయ్యపేట,కోయల వీరవరం, నేలకోట, గొందూరు, నాగళ్ళపల్లి, సీతారం, మూలపాడు, దండంగి, గంగంపాలెం, మంటూరు ఆర్ అండ్ ఆర్ కాలనీ, చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీ మూలమెట్ట, మెట్ట వీధి, పెనికిలపాడు పునరావస కాలనీలో వ్యక్తిగత మరుగుదొడ్లు,త్రాగునీరు,ఎంపీపీ పాఠశాల నందు మరమ్మత్తులు చేయాలని,పోతవరం గ్రామం మెయిన్ రోడ్ నుండి ఆర్ అండ్ ఆర్ కాలనీ వరకు తారు రోడ్డు మొదలైన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2021 సంవత్సరంలో పునరావాస కాలనీలకు తరలించి మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు.అక్కడి శుద్ధ శుద్ధ నీటిని తాగలేక ఐదారు కిలోమీటర్లు ప్రయాణించి 25 రూపాయలు చెల్లించి మంచినీళ్లు కొని తెచ్చుకుంటున్నారని అన్నారు.సత్యసాయి వాటర్ ట్యాంక్లు నిర్మించి మంచినీటిని అందించాలన్నారు. అన్ని సదుపాయాలు కల్పిస్తామని ప్రభుత్వం నమ్మించి ఆర్ అండ్ ఆర్ కాలనీలకు తరలించి ఆదివాసీలను తీవ్ర మానసిక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.భూమికి భూమి ఇస్తామని భ్రమలు పెట్టి ఇచ్చిన భూమికి పట్టాలి ఇవ్వలేదని,ఇచ్చిన పట్టాలకు భూములు చూపించలేదని ప్రతి నిర్వాసిత కాలనీలో ఈ సమస్య ఉందన్నారు.అలాగే తరలించిన గ్రామాల్లో బతుకుతెరువు లేక 30 నుండి 50 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించి రోజువారి పనులకు సీతానగరం,రాజమండ్రి, కడియం వంటి మైదాన ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీ పెనికిలపాడు గ్రామానికి గుర్ర గేదెలు,పులులు వస్తున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్తే ఈ గ్రామం నేషనల్ పార్కులోకి వస్తుందని మళ్లీ ఖాళీ చేయాలని నిర్వాసితులు ఏపీ ఆదివాసీ జేఏసీ బృందం దృష్టికి తీసుకొచ్చారని మీడియా వారికి తెలియజేచేయటం జరిగింది.పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించుకుంటే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

### ఆదిత్యలో ట్రాఫిక్ నియమాలపై

# అవగాహన





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కు చెందిన కె.మురళీ మోహన్ రాజు ట్రాఫిక్ నియమాలపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎ. ఎస్.పి.ఎన్. బి.ఎం.మురళీ కృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఎన్.ఎస్.ఎస్. ఊపిరిగా జీవించే డాక్టర్ జి.వి.ఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటివరకు రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల్లో రిపబ్లిక్ డే పెరేడ్ కు 20 మంది ఎంపిక అయ్యారని,ఈ రికార్డును ఎవరు అధిగమించలేరని ఆయన చెప్పారు. నేడు హరిప్రియ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల నుండి 21వ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ గా ఢిల్లీలోని రిపబ్లిక్ పెరేడ్ లో మార్చింగుకు ఎంపిక అయిందని,ఈరోజు 12 గంటలకు బయలుదేరి హైదరాబాద్ వెళ్లి,అక్కడ నుండి ఢిల్లీ వెళుతుందని చెప్పారు.తదుపరి ఎన్. బి.ఎం.మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో వ్యవస్థీకృత అన్యాయాన్ని వివరిస్తూ,విద్యార్థులందరూ తమ లక్ష్యం దిశగా ఏ విధంగా. పయనించాలో, ఎలా ప్రణాళిక వేసుకోవాలో వివరించారు. పెద్దవాళ్లు చెప్పేదంతా మనకు చాదస్తం అనిపించినప్పటికీనీ, అనుభవంతో చెబుతారని, తాము కూడా ఈ విద్యార్థి దశ నుండి దాటి ఎంతో కష్టపడి, ఆర్డీదాకా నడిచి నేడు ఈ స్థానానికి ఎదగడానికి చాలా కృషి చేసినట్లుగా చెప్పారు. సోషల్ మీడియా ప్రభావం విద్యార్థులపై ఎక్కువ ఉండి నేడు చదువుపై ఆసక్తి కొంతమంది విద్యార్థులకు సన్నగిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా లైసెన్స్ లేకుండా బండి నడుపుతూ లేనిపోని ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారని, తక్కువ ఖర్చుతో లైసెన్స్ వచ్చే విధంగా తాను కృషి చేస్తానని,శిక్షణ లేనిదే నడుపరాదని, అంతేకాకుండా బైక్ అయినా కార్ అయినా రోడ్డు రూల్స్ ను పాటించాలని, ట్రాఫిక్ నియమాలు తెలుసుకోవాలని ఆయన సందర్భంగా చెప్పారు. ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్స్ మరియు యూత్ రెడ్ క్రాస్ స్ కోఆర్డినేటర్స్ డాక్టర్ బి హెచ్ వి రమాదేవి,డాక్టర్ జి. వి. ఎస్.నాగేశ్వరరావు, కె.మురళీమోహన్ రాజు ఎ. ఎస్. పిమురళీ కృష్ణ గారిని శాలువా, జ్ఞాపికతో సన్మానించారు.తరువాత చైనా దాకా ఆదిత్య కీర్తిని తీసుకువెళ్లిన డాక్టర్ జి.వి. ఎస్.నాగేశ్వరరావు ఎస్పీ మురళీకృష్ణ,మురళీధర్ రాజు డాక్టర్ బి హెచ్. వి. రమాదేవితో పాటు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బి. విమల సహకరించగా,పోలుకొండ సాయి వందన సమర్పణ చేశారు.ప్రిన్సిపాల్ సిహెచ్.ఫణి కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంను ఎస్.కె. ఎన్. రెహమాన్, ఎం.చంద్రశేఖర్, డి రామకృష్ణ,బి. శ్రీరామ్ తదితర ప్రిన్సిపాల్సు అభినందించారు. 85 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్న ఈ కార్యక్రమం జనగణమనతో ముగిసింది.

### వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు

# ఇంటింటికి వెళ్లి పెన్షన్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సరానికి ముందస్తు పెన్షన్ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు వ ృద్ధులు, దివ్యాంగులు,వితంతువులుఒంటరి మహిళలకు ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందజేసిన 144 బూత్ కన్వీనర్ బయ్య రాంబాబు కో- కన్వీనర్ పాలింగి శీను పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్‌కి కౌన్సిలర్ల నిరసన సెగ

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్ల వాకౌట్



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మున్సిపల్ కౌన్సిల్‌లో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు వాకౌట్. మండపేట పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశ మందిరంలో సాధారణ, బడ్జెట్ సమావేశాలను చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన బుధవారం ఉదయం నిర్వహించారు. సాధారణ సమావేశ అజెండాలను ప్రస్తావిస్తూ కౌన్సిల్ మొదలైన క్రమంలో 8వ వార్డు వైసీపీ కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ తనదైన శైలిలో ఈ సమావేశానికి ఎక్స్ అఫిషియో మెంబర్‌గా ఉన్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను సమావేశానికి ఆహ్వానించారా లేదా అంటూ ప్రశ్నించారు. కౌన్సిల్ కన్వీనర్‌గా ఉన్న కమిషనర్ చెబుతున్న సమాధానంలోనే రాజకీయ పరిపక్వత కనిపించింది తప్ప పెద్దల సభలో సభ్యులు అనుభవం కలిగిన నాయకులు ఈ బడ్జెట్ సమావేశాలలో పాల్గొంటే ప్రజా ధనాన్ని కాపాడుకోవటానికి సరైన విధంగా మలుచుకోవడానికి మంచి సలహాలు ఇస్తారు అన్న బాధ్యత కలిగిన అధికారిగా ఆలోచన చెయ్యకపోవడమే కాకుండా గత సంవత్సరం డిసెంబర్ 23వ తేదీన బడ్జెట్ అజెండాను కౌన్సిల్లో పాల్గొనే కౌన్సిల్, ఎక్స్ అఫిషియో మెంబర్, కో ఆప్షన్ సభ్యులందరికీ పంపి నిన్నే ఆర్డర్ కాపీ వచ్చింది అని చెప్పడంలోనే తారుమార్ తక్కిడిమార్ గా పొంతనలేని సమాధానం కనబడుతుందని అసహనం వ్యక్తపరచుతూ కౌన్సిల్ లో ఎంపికైన సభ్యులలో సగానికి పైగా ఉన్న వైసిపి కౌన్సిలర్లు వాకౌట్ చేస్తున్నామని ప్రకటించి నిరసన వ్యక్తం చేస్తూ కౌన్సిల్ సమావేశం నుండి వెళ్ళిపోయారు. తమ వాకౌట్ తర్వాత మీడియాతో మాట్లాడుతూ తోట త్రిమూర్తులు ఎమ్మెల్సీగా ఉన్నప్పటి నుంచి అజెండాతో పాటు సమావేశాలకు ఆహ్వానం అందేదని, ఇప్పుడు రాజకీయ ఒత్తిళ్లతో కమిషనర్ నిరాకరిస్తున్నారని ఆరోపించారు. కమిషనర్ వైఖరి పూర్తిగా ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా ఉందని, ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తోట త్రిమూర్తులు హయాంలో పట్టణంలో ప్రజలకు ఎన్నో ఉపయోగకరమైన అభివ ృద్ధి కార్యక్రమాలు, ఆమోదాలు జరిగాయని కౌన్సిలర్లు గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కౌన్సిలర్ల మెజారిటీ లేనప్పటికీ, దొడ్డిదారిన కొంతమంది కౌన్సిలర్లను తమవైపు చేర్చుకున్నారని విమర్శించారు. కౌన్సిల్‌లో సమస్యలపై వైఎస్ఆర్‌సీపీ వర్గం ప్రశ్నిస్తుండటంతో అక్కసు పెంచుకుని తోటను సమావేశాలకు దూరం చేస్తూ కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ చట్టం ప్రకారం నామినేటెడ్ శాసన మండలి సభ్యులు తమ పరిధిలోని మున్సిపాలిటీ సమావేశాలకు హాజరయ్యే హక్కు కలిగి ఉంటారు. వారు చర్చల్లో పాల్గొనవచ్చు, సూచనలు చేయవచ్చు, ప్రజాభిస్తం మేరకు అధికారులను ప్రశ్నించవచ్చు కానీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 243ఆర్ ప్రకారం ఓటు హక్కు మాత్రం ఉండదు. ఇటీవల జారీ చేసిన సవరణ జీవోలో త్రిమూర్తులకు ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఏకపక్ష నిర?యం తీసుకున్నారని వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్లు ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్టున్నదని అభిప్రాయపడ్డారు. తోట త్రిమూర్తులు మండపేట ప్రజల సంక్షేమానికి ఎప్పుడూ సూచనలు చేస్తున్నారని, ఆయన సూచనలు రుచించకపోవడంతోనే స్థానిక అధికార నాయకులు ఆయనను అడ్డుకునేందుకు కుట్ర పన్నారని కౌన్సిలర్లు ఆరోపించారు. కమిషనర్ ఈ వైఖరిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ఇంటర్మీడియట్ రీజినల్ ఇన్స్పెక్టర్ నరసింహం

# పదవీ విరమణ మహోత్సవం



**ధవళేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల రాజమహేంద్రవరం నందు ఇంటర్మీడియట్ విద్య రీజినల్ ఇన్స్పెక్టర్ ఎన్.ఎస్. వి.ఎల్.నరసింహం పదవీ విరమణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్మీడియట్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ టి.శేఖరబాబు, డి. ఐ.ఈ. ఓ.డి. జయశ్రీ, కాకినాడ జిల్లా ఇంటర్ విద్య డి.ఐ.ఈ.ఓ. ఐ.శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీజనల్ జాయింట్ డైరెక్టర్ టి. శేఖర్ బాబు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో ఎన్.ఎస్.వి. ఎల్.నరసింహం చేసిన సేవలు అమూల్యమైనవి అని అవి వెలకట్టలేవని కొనియాడారు. డి.ఐ.ఈ.ఓ. డి.జయశ్రీ మాట్లాడుతూ ఇంగ్లీష్ అధ్యాపకునిగా, ఇంటర్మీడియట్ రీజినల్ ఇన్స్పెక్టర్ గా వివిధ హోదాల్లో ఆయన చేసిన సేవలు ఎందరికో ఆదర్శం అన్నారు. కాకినాడ జిల్లా ఇంటర్ విద్య డి.ఐ.ఈ.ఓ. ఐ.శారద మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో ఎన్. ఎస్. వి.ఎల్.నరసింహం రీజినల్ ఇన్స్పెక్టర్ గా ఉన్నత విలువలతో, ఎంతో నిబద్ధత, క్రమశిక్షణతో చేసిన ఆయన సేవలు మరువలేనివి అన్నారు. అనంతరం ఎన్.ఎస్. వి.ఎల్.నరసింహను రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు అలాగే వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్ళ,అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి తూర్పు గోదావరి జిల్లా జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ సెక్రటరీ ఏ.వెంకట రమణ, ప్రెసిడెంట్ ఏ.మురళీకృష్ణ తదితర అసోసియేషన్ సభ్యులు, తూర్పు గోదావరి జిల్లా జె.ఎల్. ఇన్. లైబ్రరీ సైన్స్ అసోసియేషన్ సెక్రటరీ కె.వెంకట్రావు,ప్రెసిడెంట్ బోను రామకృష్ణ మరియు తదితర అసోసియేషన్ సభ్యులు,అలాగే వివిధ కళాశాల పిన్సిపాల్స్, లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పెన్షన్‌లు ముందుగా ఇవ్వడం ఆనందదాయకం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 3వార్డు, సుబ్బారావుపేట, కృష్ణుడి వీధి,గాజుల వారి వీధి, సాయిబాబా గుడి వీధి లో ఉన్న అర్హులకు పెన్షన్ అందచేసి రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ఎవరికీ ఆర్థిక ఇబ్బందులు కలగకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ముందుగా ఆలోచించి పెన్షన్ అర్హుల కుటుంబాలలో నూతన సంవత్సరం ఆనందం కలగాలని 31వ తేదీనే పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే డయాలసిస్ పేషెంట్ కు 10వేలు పెన్షన్ ఇవ్వడం జరిగిందని డిజేబుల్ పేషంట్ కు 15వేలు పెన్షన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమూడి బద్రి, కొండపల్లి శ్రీదేవి, సాగి తిరుమల రావు (నాని), సూరంపూడి రాజేంద్ర, హహ్మదీనీషా, నాగమణి, సాయిలక్ష్మి, సరోజినీ, బాపిరాజు, కుడిపూడి మురళి, రమాదేవి, పుల్లమ్మ, నాగదేవి, దేవి, అంజి, తదితరులు పాల్గొన్నారు.


Mandapet Municipality
RECEIPT
Triplicate Copy

| | |
|---|---|
| Receipt No: | 12/2025-26/12661 Receipt Date: 29-12-2025 |
| Payee Name: | TEKUMUDI SRINIVAS |
| Address: | MANDAPETA |
| Narration: | ADVT TAX |
| Details of the receipt: | Service Name: Advt. Tax - Others |
| Receipt amount (Rs): | 5000.00 |

# గడువుకు 24 గంటల ముందు.. కొత్త జిలల్లాలపై ఏపీ నోటిఫికేషన్!

పలు మండలాలు సహా..జిల్లా కేంద్రాలను మార్పు చేశారు. ఇవన్నీ కూడా డిసెంబరు 31వ తేదీ నుంచే అమలులోకి వస్తాయని ప్రభుత్వం నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఏపీలో ప్రస్తుతం ఉన్న 26 జిల్లాలను 28 జిల్లాలుగా మారుస్తూ.. ఏపీ మంత్రివర్గం సోమవారం తీసుకున్న నిర్ణయం మేరకు.. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా.. మంగళవారం రాత్రి నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే.. కేంద్ర గణాంక శాఖ డిసెంబరు 31 వరకు మాత్రమే జిల్లాలు, మండలాల సరిహద్దులు మార్చేందుకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు అవకాశంఇచ్చింది. ఆ తర్వాత.. జనవరిలో ఆయా మార్పులకు సంబంధించి కేంద్రానికి రాష్ట్రాలు సమాచారం ఇవ్వాలి. అనంతరం.. ఆ మార్పులు చేర్పుల ప్రకారం.. ఫిబ్రవరి నుంచి దేశవ్యాప్తంగా కేంద్ర గణాంకశాఖ.. కుల గణన చేపట్టనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర గణాంక శాఖ పెట్టిన గడువుకు 24 గంటల ముందు.. రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాలపై నోటిఫికేషన్ జారీ చేయడం విశేషం. అయితే.. దీనిని ప్రజలు ఏమేరకు స్వాగతిస్తారన్నది చూడాలి. ఇదిలావుంటే.. కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కు మార్కాపురాన్నే జిల్లా కేంద్రంగా ఉంచారు. అయితే.. అతి చిన్న జిల్లాగా ఏర్పాటు చేస్తున్న పోలవరం జిల్లాకు మాత్రం.. రంప చోడవరం నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రం చేశారు. ఇదేసమయంలో శ్రీకాకుళం, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో భారీ మార్పులు చేశారు. పలు మండలాలు సహా..జిల్లా కేంద్రాలను మార్పు చేశారు. ఇవన్నీ కూడా డిసెంబరు 31వ తేదీ నుంచే అమలులోకి వస్తాయని ప్రభుత్వం నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది.

**మార్పులు ఇవీ..**

మొత్తం జిల్లాలు.. 26 నుంచి 28కి పెరుగుతాయి.

మార్కాపురం, పోలవరం జిల్లాలను కొత్తగా ఏర్పాటు చేశారు.

పోలవరం జిల్లా కేంద్రంగా రంపచోడవరాన్ని ఏర్పాటు చేశారు.

మార్కాపురం జిల్లా కేంద్రంగా మార్కాపురాన్నే నిర్ణయించారు.

మండలాల పరిధిలోనూ భారీ మార్పులు చేశారు.

శ్రీకాకుళం జిల్లాలోని నందిగామ మండలాన్ని టెక్కలిలో కలిపారు.

అదేవిధంగా పలాస డివిజన్‌ను కూడా టెక్కలికి బదిలీ చేశారు.

సామర్లకోట మండలాన్ని పెద్దాపురం డివిజన్‌కు మార్చారు.

తూర్పుగోదావరి జిల్లాలోని పెనుగొండ మండలం పేరును 'వాసవీ పెనుగొండ'గా మార్పు చేశారు.

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని -అడ్డరోడ్డు జంక్షన్-ను రెవెన్యూ డివిజన్‌గా మార్పు చేశారు. మార్పులు జరిగేవి ఇవీ..

కొత్తగా ఏర్పడిన జిల్లాలకు రెవెన్యూ అధికారులు బదిలీ అవుతారు.

కొత్తగా ఏర్పడిన జిల్లాలకు సరిహద్దులు మారతాయి.

కొత్త మండలాల్లోనూ అధికారాల మార్పు జరుగుతుంది.



కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ నుంచి ఆర్డీవో వరకు డిసెంబరు 31వ తేదీ నుంచి మారుతారు.

అయితే.. ఆయా జిల్లాలు, మండలాలకు కొత్తగా అధికారులను త్వరలోనే నియమించనున్నారు.

నోటిఫికేషన్ ప్రకారం.. అన్ని కార్యాలయాల విభజన ప్రకారం.. బోర్డులు ఏర్పాటు చేయనున్నారు.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్



# ఉత్తరాంధ్రకు కేంద్రం న్యూ ఇయర్ గిఫ్ట్



కేంద్ర ప్రభుత్వం ఏపీ మీద చూపించే ప్రత్యేక శ్రద్ధకు ఇది ఒక ఉదాహరణగా భావించాలి. కొత్త ఏడాది 2026 వస్తూనే కేంద్రం ఏపీకి ఒక బ్రహ్మాండమైన బహుమానాన్ని సిద్ధం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఏపీ మీద చూపించే ప్రత్యేక శ్రద్ధకు ఇది ఒక ఉదాహరణగా భావించాలి. కొత్త ఏడాది 2026 వస్తూనే కేంద్రం ఏపీకి ఒక బ్రహ్మాండమైన బహుమానాన్ని సిద్ధం చేసింది. అంతే కాదు కొత్త ఏడాదిలో అడుగు పెడుతూనే ఆ గిఫ్ట్ ని తీసుకోమంటోంది. ఉత్తరాంధ్ర కు ప్రత్యేకంగా కేంద్రం ఇస్తున్న ఆ గిఫ్ట్ చూస్తే ఫుల్ హ్యాపీ ఫీల్ అవాల్సిందే.

**ముందే వచ్చిన సంబరం :**

ఉత్తరాంధ్రా ఉమ్మడి మూడు జిల్లాల ఆర్ధిక పరిస్థితులను ఒక్కసారిగా పెంచబోతున్న భోగాపురం ఎయిర్ పోర్టు 2026 జూన్ నాటికి పూర్తి అవుతోంది దానిని సంబంధించిన పనులు ఒక వైపు శరవేగంగా పూర్తి అవుతున్నాయి. మరో వైపు చూసే ఆరు నెలలకు ముందే ఒక విమానం భోగాపురం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అవడం. ఇది నిజంగా హ్యాపీ న్యూస్ గానే అంతా చూస్తున్నారు. రెడీ కాబోతున్న విమానాశ్రయానికి అపుడే ఒక విమానం వచ్చి ల్యాండ్ కావడం అంటే నిజంగా గ్రేట్ అని అంటున్నారు.

**కమర్షియల్ ఫ్లైట్ :** ఇక ఢిల్లీ నుంచి నేరుగా భోగాపురానికి తొలి కమర్షియల్ ఫ్లైట్ జనవరి 4వ తేదీన రానుంది. ఎయిర్ ఇండియా వారి వ్యాలీడేషన్ విమానం ఢిల్లీ నుంచి ఆ రోజున బయలుదేరి భోగాపురంలో ల్యాండ్ అవుతుంది. ఇక ఇదే విమానంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఢిల్లీ నుంచి భోగాపురం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. ఇప్పటిదాకా విశాఖ విమానాశ్రయంలో దిగి అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా విజయనగరం జిల్లా భోగాపురం వెళ్ళే కేంద్ర మంత్రి ఇపుడు కాలు కింద పెట్టకుండా ఎలాంటి హాల్టులు లేకుండా అంతర్జాతీయ ఎయిర్ పోర్టుకే వస్తున్నారు అంటే ఇక ఉత్తరాంధ్రా దశ తిరిగినట్లే అని అంతా అంటున్నారు.

**భారీ వేడుకగా :** తొలి విమానం ఢిల్లీ నుంచి భోగాపురానికి రావడం అన్నది భారీ వేడుకగా నిర్వహించేందుకు కూటమి మంత్రులు సిద్ధపడుతున్నారు. ఆ రోజున భోగాపురం విమానాశ్రయానికి మంత్రులు, ఎమ్మెల్యేలు పలువురు ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. మొత్తానికి కొత్త ఏడాది వస్తూనే తొలి శుభవార్త ఉత్తరాంధ్రకే విమానం రూపంలో మోసుకొచ్చింది అని అంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు జూన్ నాటికి పూర్తి అయి తొలి విమానం అక్కడ నుంచి ఎగిరితే రానున్న రోజులలో ప్రపంచంతో ఉత్తరాంధ్రా నేరుగా కనెక్ట్ అవుతుంది అని అంటున్నారు. అది ఊహించని అభివృద్ధికి దారి తీస్తుందని నమ్మకంగా చెబుతున్నారు.

# రోల్స్ రాయిస్ 3వ హోమ్ మార్కెట్‌గా భారత్... ఏపీకి ఛాన్స్..!



అవును... రోల్స్ రాయిస్ తమ కంపెనీ కోసం తయారీ యూనిట్ ను నిర్మించడానికి భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని చూస్తున్నట్లు ప్రకటించడం ఆసక్తిగా మారింది. బ్రిటిష్ ఆటోమొబైల్ దిగ్గజం రోల్స్ రాయిస్ భారత్ వైపు చూస్తోంది. ఇందులో భాగంగా.. జెట్ ఇంజన్లు, నావల్ ప్రొపల్షన్, ల్యాండ్ సిస్టమ్స్, అడ్వాన్స్డ్ ఇంజనీరింగ్ తో సహా వివిధ డొమైన్ లలో అవకాశాల పూర్తి సామర్థ్యాన్ని అన్‌లాక్ చేసే ప్రణాళికకు అనుగుణంగా యూకే వెలుపల భారతదేశాన్ని తన మూడవ హోమ్ మార్కెట్ గా మార్చాలని చూస్తుంది. ఈ విషయాన్ని బ్రిటిష్ ఏరో ఇంజిన్ తయారీ సంస్థ రోల్స్ రాయిస్ తెలిపింది. ఈ సందర్భంగా శశి ముకుందన్ కీలక విషయాలు వెల్లడించారు. అవును... రోల్స్ రాయిస్ తమ కంపెనీ కోసం తయారీ యూనిట్ ను నిర్మించడానికి భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని చూస్తున్నట్లు ప్రకటించడం ఆసక్తిగా మారింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో రోల్స్ రాయిస్ ఇండియా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శశి ముకుందన్.. భారత్ లో పెద్ద పెట్టుబడి పెట్టడం కోసం కంపెనీ ప్రణాళికలు వేస్తోందని.. నెక్స్ట్ జనరేషన్ ఏరో ఇంజిన్ ను భారత్ లో అభివృద్ధి చేయడం ప్రాధాన్యతగా పెట్టుకుందని పేర్కొంది. ఇదే సమయంలో... భారత నావికాదళ పోరాట పరాక్రమాన్ని పెంపొందించడానికి భారత విద్యుత్ చోదక సామర్థ్యం అవసరాన్ని తీర్చడంలో రోల్స్ రాయిస్ ఎలా గణనీయంగా దోహదపడుతుందో ఈ సందర్భంగా ముకుందన్ హైలెట్ చేశారు. ఇందులో భాగంగా.. అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ఇంజిన్ కోర్ ను నావల్ మెరైన్ ఇంజిన్ గా మర్చవచ్చని.. దీన్ని ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ కోసం కూడా ఉపయోగించవచ్చని ముకుందన్ తెలిపారు. ఈ సందర్భంగా... ప్రపంచవ్యాప్తంగా ఏరో ఇంజిన్ ను మెరైన్ చేయగల సామర్థ్యం ఉన్న అతి కొద్ది కంపెనీల్లో రోల్స్ రాయిస్ ఒకటని పేర్కొన్నారు. అంతా అనుకూలంగా జరిగితే అది ఒక ముఖ్యమైన పెట్టుబడి అవుతుందని.. ప్రజలు దృష్టిని ఆకర్షించేటంత పెద్దగా ఉంటుందని.. అయితే ప్రస్తుతం ఆ పెట్టుబడి సంఖ్య ఎంత అనేది చెప్పదలచుకోవడం లేదని అన్నారు. ఈ క్రమంలో భారత్ లోని రెండు రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలతో కంపెనీ రెండు అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంటుందని తెలిపారు! కాగా... అక్టోబర్ లో జరిగిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో స్పందించిన ముకుందన్... రోల్స్ రాయిస్ ముందుకు సాగడానికి భారతదేశం చాలా కీలకం కాబోతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలియజేశారు. తాము యూకే వెలుపల మరో రెండు స్వదేశీ మార్కెట్లను అభివృద్ధి చేశామని.. అందులో ఒకటి యూఎస్ కాగా మరొకటి జర్మనీ అని తెలిపారు. ఈ నేపథ్యంలో తమ తదుపరి మార్కెట్ గా భారత్ ను మార్చుకోవాలని అనుకుంటున్నామని వెల్లడించారు.

ఏపీకి ఛాన్స్...!: ఈ సందర్భంగా ఇప్పటికే కియా మోటార్స్ ఇండియాతో రాష్ట్రం సాధించిన విజయగాథ తరచూ చర్చనీయాంశంగా మారుతోన్న వేళ.. తాజా కూటమి ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో కీలక మార్పులు చేసిన నేపథ్యంలో.. చంద్రబాబు స్థిరమైన నాయకత్వం వెరసి రోల్స్ రాయిస్ వంటి సంస్థ పెట్టుబడులకు ఏపీ స్వర్గధామంగా మారే అవకాశాలున్నాయని అంటున్నారు! ఈ సమయంలో సంస్థ ప్రతినిధులతోనూ, కేంద్రంతోనూ ఏపీ సర్కార్ చర్చించే అవకాశం ఉందని చెబుతున్నారు!




**అమెరికా వీసీ కావాలంటే**

# గత 5 ఏళ్ల సోషల్ మీడియా చరిత్ర తప్పనిసరి!

గతంలో విద్యార్థులు వీసా ఇంటర్వ్యూలకు ముందు తమ సోషల్ మీడియా ఖాతాలలోని వివాదాస్పదమైన పోస్టులను తొలగించే ప్రయత్నం చేసేవారు. అమెరికాలో వలస విధానాలు మరింత కఠినతరం అవుతున్న నేపథ్యంలో, వీసా దరఖాస్తుదారులకు ట్రంప్ ప్రభుత్వం ఒక కీలక నిబంధనను జోడించింది. ఇది ముఖ్యంగా విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపనుంది.

**కొత్త వీసా నిబంధన ఏమిటి?**

భారత్‌తో పాటు ఇతర దేశాల విద్యార్థులు అమెరికా విద్యా వీసా కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు, గత ఐదేళ్ల సోషల్ మీడియా చరిత్రను తప్పనిసరిగా ప్రకటించాల్సి ఉంటుంది. ఈ మేరకు అమెరికా రాయబార కార్యాలయం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం దరఖాస్తుదారులు డిఎస్-160 వీసా దరఖాస్తు ఫారమ్‌లో తమ గత ఐదేళ్లలో వాడిన ప్రతి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌కు సంబంధించిన యూజర్‌నేమ్‌లు / హ్యాండిల్స్‌ను జాబితా చేయాలి. ఎవరికి ఎలాంటి ప్రభా



వం? ఈ మార్పు ప్రధానంగా విదేశాల్లో చదువుకోవాలనుకునే యువతపై ప్రభావం చూపనుంది. గతంలో విద్యార్థులు వీసా ఇంటర్వ్యూలకు ముందు తమ సోషల్ మీడియా ఖాతాలలోని వివాదాస్పదమైన పోస్టులను తొలగించే ప్రయత్నం చేసేవారు. అయితే ఇప్పుడు, అమెరికా ఎంబసీ సమగ్ర చరిత్రను కోరుతున్నందున, అవి తొలగించినా, ఆ డేటాను దాచిపెట్టినట్లు పరిగణించే అవకాశం ఉంది. - వీసా తిరస్కరణ ప్రమాదం! వీసా దరఖాస్తు చేసే ముందు అందించిన సమాచారం నిజమైనదని ధృవీకరించాల్సి ఉంటుంది. అబద్ధపు సమాచారం ఇవ్వడం లేదా సోషల్ మీడియా వివరాలను దాచిపెట్టడం వంటివి అనర్హతకు దారితీస్తాయని అమెరికా అధికారులు స్పష్టం చేశారు. దీనివల్ల వీసా రాకపోవడమే కాకుండా భవిష్యత్తులో కూడా అమెరికా వీసాలకు అర్హత కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. - ఏయే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్? అధికారికంగా కొన్ని ప్లాట్‌ఫామ్‌లను ప్రత్యేకంగా పేర్కొనకపోయినా, సాధారణంగా పరిగణించే ప్లాట్‌ఫామ్‌లలో ఇవి ఉన్నాయి..ఫేస్బుక్, ట్విట్టర్ , ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, రేడిత్, టిక్ టాక్, స్నాప్ చాట్, లింక్డ్ ఇన్, టుంబర్, పింటరెస్ట్ ఖాతాల వివరాలను అందజేయాలి. దరఖాస్తుదారుడు వీటితో సహా, యాక్టివ్‌గా ఉన్న అన్ని సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను అందించాలి. విద్యార్థులు, వలసదారులు ఈ కొత్త నిబంధనలపై అప్రమత్తంగా ఉండాలి. సోషల్ మీడియాలో చేసే ప్రతి పోస్ట్, వ్యాఖ్యపై ఇప్పుడు వీసా నిర్ణయం ఆధారపడే అవకాశం ఉన్నందున, మితమైన వినియోగం, జాగ్రత్తగా ప్రవర్తన తప్పనిసరి. అమెరికా వెళ్లాలనుకునే యువతకు ఇది ఒక ముఖ్యమైన హెచ్చరికగా పరిగణించవచ్చు.

# చదువుల్లో టాప్ ..

## ఏపీ యువతనే విదేశాల్లో దున్నేస్తోంది..

కేంద్ర ప్రభుత్వ థింక్ ట్యాంక్ నీతి అయోగ్ సోమవారం విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. విదేశాలకు వెళుతున్న విద్యార్థుల సంఖ్యలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. ఉన్నత విద్య కోసం విదేశీ బాట పడుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య ఏటా పెరుగుతోంది. గ్లోబల్ డిగ్రీలే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రయాణంలో ఆంధ్రప్రదేశ్ యువత దేశంలోనే అగ్రస్థానంలో నిలిచి సత్తా చాటారు. కేంద్ర ప్రభుత్వ థింక్ ట్యాంక్ నీతి అయోగ్ సోమవారం విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. విదేశాలకు వెళుతున్న విద్యార్థుల సంఖ్యలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది.



**రాష్ట్రాల వారీగా అగ్రస్థానంలో ఏపీ**

నీతి అయోగ్ నివేదికలోని 2020 గణాంకాలను పరిశీలిస్తే.. విదేశీ విద్య కోసం వెళ్లిన వారిలో ఆంధ్రప్రదేశ్ నుంచి అత్యధికంగా 35412 మంది విద్యార్థులున్నారు. ఈ జాబితాలో పంజాబ్ (33412) రెండో స్థానంలో ఉండగా.. మహారాష్ట్ర (29079) మూడో స్థానాన్ని దక్కించుకుంది. గుజరాత్ ఢిల్లీ, తమిళనాడు వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఆశ్చర్యకరంగా అదే ఏడాది లెక్కల ప్రకారం.. తెలుగు రాష్ట్రమైన తెలంగాణ టాప్ 10 జాబితాలో చోటు దక్కించుకోలేకపోయింది. గత కొన్నేళ్ల ట్రెండ్ ను పరిశీలిస్తే.. ఏపీ నుంచి 2016లో 46818 మంది, 2018లో ఏకంగా 62771 మంది విదేశీయులకు వెళ్లారు. అయితే 2020లో కోవిడ్ మహమ్మారి కారణంగా ఈ సంఖ్య కొంత తగ్గినప్పటికీ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ విద్యార్థులే పై చేయి సాధించారు. 2024లో 'గ్లోబల్ ఎడ్యుకేషన్' హవా 2024 సంవత్సరానికి సంబంధించి భారతీయ విద్యార్థుల విదేశీ చదువులపై నివేదిక పలు కీలక అంశాలను వెల్లడించింది. 2024లో మొత్తం 13.35 లక్షల మంది భారతీయ విద్యార్థులు వివిధ దేశాల్లో విద్యనభ్యసిస్తున్నారు. భారత విద్యార్థుల మొదటి ఛాయిస్ గా కెనగా (4.27 లక్షలు) నిలిచింది. ఆ తర్వాత అమెరికా (3.37 లక్షలు) , బ్రిటన్ (1.85 లక్షలు) , ఆస్ట్రేలియా (1.22 లక్షలు), జర్మనీ (42997) ఉన్నాయి. విదేశీ విద్య కోసం భారతీయ విద్యార్థులు ఏకంగా రూ.6.2 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇది మన దేశ జీడీపీలో దాదాపు 2శాతంకి సమానం కావడం గమనార్హం.

ఆందోళన కలిగిస్తున్న 'బ్రెయిన్ డ్రెన్' భారత్ నుంచి విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే విదేశాల నుంచి భారత్ కు వచ్చేవారి సంఖ్య చాలా తక్కువగా ఉందని నీతి అయోగ్ పేర్కొంది. 'భారతదేశానికి వచ్చే ప్రతీ ఒక్క అంతర్జాతీయ విద్యార్థికి బదులుగా.. 28 మంది భారతీయ విద్యార్థులు విదేశాలకు వెళుతున్నారు. ఇది దేశంలో 'మేధో వలస' తీవ్రతను సూచిస్తోంది అని నివేదిక హెచ్చరించింది.

# కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కొత్త ఊపు

## అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లతో ప్రజారంజక పాలన - సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పాలనలో నూతన ఒరవడి సృష్టిస్తూ, 18 మాసాల్లో చారిత్రక విజయాలను సొంతం చేసుకుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై మంత్రి సుభాష్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం 'స్వర్ణాంధ్ర' దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సూపర్ హిట్‌గా అమలు చేసిందని మంత్రి వెల్లడించారు. 'తల్లికి వందనం' ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు, 'దీపం-2' పథకం ద్వారా 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా 3.25 కోట్ల మందికి లబ్ధి చేకూరిందన్నారు. అలాగే ఎన్టీఆర్ భరోసా కింద రికార్డు స్థాయిలో రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్లు అందజేశామని తెలిపారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధికి పెద్దపీట వేసామని మంత్రి సుభాష్ అన్నారు. సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నామని, తద్వారా 16.13 లక్షల ఉద్యోగాలకు మార్గం సుగమమైందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టడం యువత పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి కట్టుబడి 'అన్నదాత సుఖీభవ' కింద రూ.6,310 కోట్లు జమ చేశామని, ధాన్యం సేకరణ డబ్బులు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. పోలవరం పనుల్లో వేగం పెంచడంతో పాటు, 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టడానికి 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేశామని, తద్వారా క్రైమ్ రేట్ గణనీయంగా తగ్గిందని మంత్రి తెలిపారు. రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు కేటాయించడమే కాకుండా, మరో 3 వేల కోట్లు రహదారుల నిర్మాణానికి కేటాయించామన్నారు. గ్రామాల్లో 'పల్లె పండుగ' ద్వారా 4,000 కి.మీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఈ ఏడాది మైనారిటీల సంక్షేమానికి రూ. 3,670 కోట్లు ఖర్చు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని 11.28 శాతం డబుల్ డిజిట్ గ్రోత్‌కు చేర్చగలిగామని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని, 2025లో సాధించిన ఈ 60 విజయాలు కేవలం ఆరంభం మాత్రమేనని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా కృషి జరుగుతుందన్నారు. ప్రజల పక్షాన నిలిచి జన రంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

### 2025లో చేపట్టిన

# పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరణ

### జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** వ్యవసాయ ఆధారితంగా ఉన్న కోనసీమ జిల్లా స్థూల జాతీ యోత్పత్తి పెంపుదలకు వ్యవసాయ అనుబంధ రంగాలు కొబ్బరి విలువ ఆధారిత కోకో పార్కులు ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ స్థాపించే దిశగా ప్రతిపాదనలు త్వరలో కార్యరూపం దాల్చినట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు పాత్రికేయులు సమావేశం నిర్వహించి జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివ రించారు. ఈ సందర్భంగా ఆయన 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ముందస్తుగా 2026 నూత న సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 లో కోన సీమ జిల్లా కొబ్బరి, అరటి పరిశ్రమలు, విద్యుత్ పొదుపు, రోడ్లు అభివృద్ధి విద్యా కార్యక్రమాల ద్వారా సాధించిన ఆర్థిక, సామాజిక పురోగతిని విశదీకరించారు ప్రతి కుటుంబం ఐక్యత, ఆరోగ్యం, సంపదలతో మెరుగైన జీవితం గడ పాలని ఆకాంక్షించారు, జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పరిపాలనా సేవలలో మీడియా అందించిన సహకారం, అంకితభావం ప్రశంసనీ యమన్నారు. గత సంవత్సరం మన జిల్లా ఎన్నో సవాళ్లను సమిష్టిగా ఎదుర్కొని, అనేక రంగాలలో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. రాబోయే 2026 నూతన సంవత్సరం జిల్లా ప్రజల జీవితాలలో సుఖ సంతోషాలు, ఆరోగ్యం, శాంతి, అభివృద్ధిని తీసుకురావా లని ఆకాంక్షిస్తున్నాను. జిల్లా స్థాయి అధికారులు ప్రజాసేవలో మరింత బాధ్యతతో, పారదర్శకతతో, నిబద్ధతతో పనిచేసి జిల్లాను ఆదర్శంగా నిలపాలని కోరుకుంటున్నానన్నారు. జిల్లాలో మౌలిక వసతులు కల్పనకు 216 జాతీయ రహదారి అభివృద్ధికి గెద్దాడ గ్రామం వద్ద భూసేకతెలిపారులను అధిగమించి రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రహదారి భద్రతా చర్యలు తీసు కున్నామన్నారు. ఈదరపల్లి నడిపూడి వద్ద రెండు బ్రిడ్జిలు నిర్మాణం పూర్త యిందని అప్రోచ్ రోడ్లు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లావ్యాప్తం గా 46 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లు మరమ్మత్తు పనులు చేపట్టి 70 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు ఉడి మూడి వంతెన నిర్మాణం 65% పూర్తయిం దని రానున్న జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయడం జరుగుతుందన్నారు ఇంకా మూడు స్తంభాలు నిర్మాణం కొనసాగుతుందన్నారు లంక గ్రామాలలో కూడా రోడ్లు వేయాలన్నారు రాబోయే వరదలు నాటికి బ్రిడ్జి నిర్మాణం పూర్తవు తుందన్నారు జలజీవన్ మిషన్ కింద రూ.1650 కోట్లతో కోనసీమ ప్రాంతానికి సురక్షిత త్రాగునీరు పైప్ లైన్ ద్వారా అందించడానికి పనులు ప్రతిపాదనలు కొలిక్కి వచ్చాయని త్వరలో నిర్మాణ పనులు చేపడతామన్నారు. 2027 నాటికి ప్రాజెక్టు పూర్తవు తుందన్నారు. అంతర్వేది పల్లిపాలెం హార్బర్ కొత్త ఏజెన్సీకి వస్తోందని జూన్ 15 నాట్ నుండి మత్స్య సంపద ఎగుమతులు ప్రక్రియ ఆరంభమవు తుందన్నారు. జిల్లావ్యా ప్తంగా సీసీ వీటి రోడ్లు కాలువగట్లు బలోపేతం చేసే దిశగా లూజు భూములు కలిగిన ప్రాంతాలలో జియో టెక్స్టైల్ మ్యాట్లను వినియోగించి మన్నికను మరో ఐదేళ్లపాటు పెంచేం దుకు చర్యలు తీసుకున్నా మని 6 కిలోమీటర్ల మేర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఇప్పటివరకు రెండు కిలోమీటర్లు మేర జియో టెక్స్టైల్ వినియో గించడం జరిగిందన్నారు కోనసీమ ప్రాంత ప్రజల కు నాణ్యమైన విద్యుత్ అందించే దిశగా అయినవిల్లి నందు 400 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం 60 శాతం పూర్తయిందని 64 టవర్లు 23 కిలోమీటర్ల మేర ఏసే పనులు ఆరు నెలల్లో పూర్తవుతాయన్నా రు. కోనసీమ ప్రాంత వాసుల స్థూల జాతీయోత్పత్తి పెంపుదలకు ఉప్పలగుప్తం మామిడికుదురు మండలాలలో కోకో పార్కు మరియు ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు నిర్మాణానికి చర్యలు కొనసాగుతున్నా యని ఎప్పటికీ ప్రభు త్వం వీటిని నిర్మాణానికై 10 కోట్లు కేటాయించిందన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనులు ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. బ్రిటిష్ కాలం నాటి డ్రైనేజీ కాలువలు వ్యవస్థను స్పష్టంగా గుర్తించేందుకు సర్వే చేపట్టి 100 మీటర్ల ఒక సరిహద్దు స్తంభాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు స్తంభం దాటి ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించరాదన్నారు. శంకర్ గుప్తం మేజర్ ప్రధాన డ్రైనేజీకి 650 ఎకరాలు ఉండగా వీటిలో 250 ఎకరాలు ఆక్రమణకు గురైందని ఈ ఆక్రమణలను తొలగించడానికి చర్యలు తీసుకోవడం జరిగింద న్నారు. పాఠశాలల్లో విపస్సైన జ్ఞాన యోగ ఆనాపానా మెడిటేషన్ కార్యక్రమాల ద్వారా చిన్నారులు విద్యపై ఆసక్తిని ప్రవర్తన శైలిని మెరుగుప రిచేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాల ఫలితంగా విద్యార్థిని విద్యార్థులలో విద్య నేర్చుకోవడం పట్ల ఆసక్తి పెరిగిందని పురోగతి నివేదికలు వెల్లడిస్తున్నా యన్నారు. ఈ జ్ఞాన యోగ మూలంగా ఉపాధ్యా యులు లేనప్పటికీ వీరు క్రమశిక్షణతో తరగతి గదిలో ఉండి విద్యను అభ్యసిం చడం గమనించినట్లు తెలిపారు. ఐసిఐసిఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ పథకాన్ని వసతి గృహ విద్యార్థులకు అనారోగ్య ఆపద సమయంలో మొదటి గోల్డెన్ అవర్‌లో వైద్య సేవలు అందించేందుకు వర్తింప చేయడం జరిగిందని ఈ స్కీము మూలంగా ఇప్పటివరకు ఎనిమిది మంది విద్యార్థులు పరిపూర్ణమైన లబ్ధిని పొంది ఆరోగ్యంగా జీవిస్తు న్నారన్నారు. కెరియర్ గైడెన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా కెరియర్ గైడెన్స్ ట్రీ ప్రతి హై స్కూల్ లో ప్రదర్శించడం జరిగిందని తద్వారా విద్యార్థులు కెరీర్ డెవలప్మెంట్ పై తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సంప్రదించి ఆసక్తి ఉన్న రంగంలో ముందుకు వెళ్లి ఉన్నత శిఖరాలు అధిరో హించాలన్నారు. పాఠశాలలో పూర్వపు విద్యార్థులు వారి అనుభ వాలను జూనియర్లకు గైడెన్స్ ఇచ్చేలా ఒక వెబ్ పోర్టల్ ను రూపొందిస్తు న్నారని దీని ద్వారా సంప్ర దింపులు జరిపి విద్యార్థులు మంచి ఉద్యోగ అవకాశా లను భవిష్యత్తును చేజి క్కించుకోవాలన్నారు. కెరీర్ గైడెన్స్ సిఆర్పి లను కూడా నియమించామన్నారు. విదేశాలలో ఉపాధి పై వెళ్లి యాజమాన్యాలతో ఎదురైన ఇబ్బందులు మూలంగా స్వదేశాలకు వెళ్లాలని అభ్యర్థించిన 51 మందిని క్షేమంగా స్వదే శానికి తీసుకురావడం జరిగిందన్నారు. కోనసీమ పశు దాన పంపిణీ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నవంబర్లో ప్రారంభించడం జరిగిందని దీనివల్ల పాడి రైతులకు పాల దిగుబడి లోను ఫ్యాక్ట్ పెరగడంలోనూ సతాలితాలు వస్తున్నట్లు వెల్లడించారు. మరో ఆరు నెలల్లో స్కీము నిర్వహిం చిన పెద్దప పశువులు చూడు కట్టడం ఎదకు రావడం అంశాలలో అభివృద్ధిని పరిశీలించి మరింత సుస్థిరంగా పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు

### ఆంధ్ర గోవా కోకో బీచ్‌లో

# సంక్రాంతి సంబరాలకు సన్నాహక సమావేశం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సూరసేన యానం ఆంధ్ర గోవా కోకో బీచ్ లో ఈ సంక్రాంతికి నిర్వహించు సంక్రాంతి సంబరాలకు సంబంధించి సన్నాహక సమావేశం బుధవారం సూరసేన యానం బీచ్ ఆవరణలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ సూరసేనయానం సంక్రాంతి సంబరాలను ప్రభుత్వ పండుగ గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి టూరిజం మంత్రి కందుల దుర్గేష్ కి, జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంవత్సరం సంక్రాంతి సంబరాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను శరవేగంగా చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర నలుమూలల నుండి అనేకమంది ఈ సంబరాలలో పాల్గొంటారు కాబట్టి వారికి తగిన ఏర్పాట్లు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఇన్ అండ్ అవుట్ రోడ్డు మార్గాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా, ఆర్డీవో మాధవి, ఆర్డిఓ మాధవి లత, అన్ని శాఖల జిల్లా అధికారులు, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డీసీఎం ఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, లంకే భీమరాజు, పెచ్చెట్టి విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, చొల్లంగి సాయిబాబు, పల్లచోళ్ళ పద్మనాభం, బొర్రా వెంకటేశ్వరరావు, అయితాబత్తుల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి

# ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం డిసెంబర్ 31,నూతన సంవత్సర సంబరాల పేరుతో రోడ్లపైకి వచ్చి యువత అతి వేగంగా వాహనాలు నడపడం, బైక్‌లపై ప్రమాదకర విన్యాసాలు చేయడం, సైలెన్సర్లు తీసి శబ్ద కాలుష్యం సృష్టించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తపేట డీఎస్పీ సుంకర మురళి మోహన్ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని పట్టుకునేందుకు ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామన్నామని తెలియజేశారు.

### ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న

# కథానాయకుడు ఆర్.నారాయణ మూర్తి



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** సినీ విప్లవ నటుడిగా ప్రేక్షకుల గుండెలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న నటుడు ఆర్.నారాయణమూర్తి 73వ జన్మదినం సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గ ఎంబీసీ సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు ఆయనకు ఫోన్ సంభాషణ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాట్ల మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, రౌతులపూడి మండలం లోని మల్లంపేట గ్రామంలో 1953 డిసెంబర్ 31 న జన్మించిన నారాయణమూర్తి బిసి కుల వృత్తులకు సంబందించిన, ప్రజా సమస్యల పోరాటాలకు సంబంధించిన సినిమాలు నిర్మించారన్నారు. ఆర్.నారాయణమూర్తి నిర్మాత, దర్శకుడు, నటుడి గానే కాక ఒక ఉద్యమకారుడిగా ఆయన అందరికీ సుపరిచితమన్నారు. ద్రాక్షారామ లో మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలు ఆవిష్కరించారని గుర్తు చేస్తూ ఆయన కు 73వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ప్రస్తుత ప్రజా పోరాట సమస్యలపై సినిమాలు నిర్మించాలని ఆయనను కోరానని యాట్ల తెలిపారు.

### పదవీ విరమణ చేసిన బాపన్నశాస్త్రిని

# ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** 35 ఏళ్ల విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ చేసిన బాపన్న శాస్త్రిని ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపిఎస్ .ఆరోగ్యకరమైన పదవీ విరమణ జీవితాన్ని ఆకాంక్షించిన పోలీస్ యంత్రాంగం. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ధూళిపాళ్ళ బాపన్న శాస్త్రి బుధవారం నాడు సుదీర్ఘ సర్వీసు అనంతరం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బాపన్న శాస్త్రి ని ఎస్పీ శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, 03.08.1990 న సివిల్ పోలీస్‌గా శాఖలో చేరి, 2012లో జూనియర్ అసిస్టెంట్‌గా మారి, సుమారు 35 ఏళ్ల పాటు క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేశారని పేర్కొన్నారు. అల్లవరం, రంపచోడవరం, ఐ.పోలవరం, అమలాపురం టౌన్, ముమ్మిడివరం వంటి ప్రాంతాలతో పాటు డీపీఓ కార్యాలయాల్లో ఆయన అందించిన సేవలు ఆదర్శనీయమని శ్లాఘించారు. ఆయన విశ్రాంత జీవితం సుఖశాంతులతో, ఆరోగ్యంగా సాగాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం డిఎస్పి టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, ఏఆర్ డిఎస్పి సుబ్బరాజు, ఎస్బీ సిఐ పుల్లారావు, ఏఆర్ఆర్ఐలు కోటేశ్వరరావు, బ్రహ్మానందం జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిబ్బంది అందరూ బాపన్న శాస్త్రితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### పట్టాదారు పాసు పుస్తకములు తీసుకుని

# సదరు సభలను విజయవంతం చేయండి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతుల శ్రేయస్సు కొరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు, ప్రధాన కమిషనర్, భూ పరి పాలనా శాఖ వారి సూచనలను అనుసరించి, జిల్లా కలక్టర్, డా. బి.ఆర్.అంబేద్కర్, కోనసీమ జిల్లా వారి అదేశముల మేరకు, కొత్తపేట మండలంలో రీ సర్వే పూర్తి అయిన గ్రామములలో 8 గ్రామములకు, ప్రభుత్వం వారు ప్రచురించి సరఫరా చేసిన పట్టాదారు పాసు పుస్తకములు పంపిణీ నిమిత్తం 02. 01.2026 నుండి 09.02.2026 వరకు సంబందిత గ్రామ సచివాలయంల యందు ఇందుతో జతపరచిన షెడ్యూల్ మేరకు గ్రామ సభలు నిర్వహించబడునని సదరు గ్రామ సభల యందు రైతులు పాల్గొని, వారి వారి పట్టాదారు పాసు పుస్తకములు తీసుకుని సదరు సభలను విజయవంతం చేయవలసినదిగా, మండల రైతు సోదరులను పత్రికా ప్రకటన మూలముగా కోరడమైనదితహసిల్దార్ వారి కార్యాలయం కొత్తపేట మండలం వారు ప్రకటన విడుదల చేసింది.

### శివలింగం ధ్వంసం కేసులో

# నిందితుడుని అరెస్ట్ చేసిన పోలీసులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ద్రాక్షారామానికి చెందిన ప్రసిద్ధ ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయంలో శివలింగం ధ్వంసం జరిగిన ఘటనకు సంబంధించి పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ద్రాక్షారామంలోని తోటపేట గ్రామానికి చెందిన శీలం శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్పీ వివరాల ప్రకారం, శీలం శ్రీనివాస్‌కి భీమేశ్వర స్వామి ఆలయంలో అర్చకునితో వ్యక్తిగత విభేదాలు ఉన్నాయని, ఇద్దరి మధ్య పొలం కాలువ విషయంలో తగాదా నెలకొన్నదని తెలిపారు. ఆ కక్షతోనే శ్రీనివాస్ ఆలయంలో ప్రవేశించి శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించారు. పోలీసు అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి, ఆలయంలో ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించారు. వీడియో ఆధారంగా నిందితుడిని గుర్తించి, అరెస్టు చేసి, విచారణ జరుపుతున్నట్లు ఎస్పీ రాహుల్ మీనా వెల్లడించారు.

# 7వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం మున్సిపాలిటీ 7వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు గండి స్వామి, విఆర్ఓ శ్రీనివాస్ తో పాటు స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ స్థానిక జనసేన సీనియర్ నాయకులు గండి స్వామితో కలిసి వెంకటేశ్వర స్వామి గుడి, పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న శానిటైజేషన్ పనులను పరిశీలించారు.ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, ప్రజారోగ్య పరిరక్షణకు పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగాలని సిబ్బందికి సూచనలు చేశారు.



# సమిష్టిగా పట్టణాభివృద్ధి కృషి

### నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధుల సాకారం మరువలేనిది
### అందరికీ కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వేగుళ్ళ



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** సమిష్టిగా పట్టణాభివృద్ధి కృషి చేస్తామని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లో ఆయన మాట్లాడుతూ మరిన్ని నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ విలీనం సంతృప్తి ఇచ్చిందన్నారు. నియోజకవర్గం లోని ప్రజాప్రతినిధుల సాకారం మరువలేనిదనీ పేర్కొన్నారు. పేరు పేరు నా అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీలోని అన్ని పార్టీల కౌన్సిలర్లు ముగ్గురు కో ఆప్షన్ సభ్యులు ఏక మాట మీద ఉండి పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దుకుంటున్నారని పేర్కొన్నారు. 2026 లో వచ్చేటప్పటికి పార్టీ రహితంగా మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనాన్ని సాధించుకున్నామని ఆనందాన్ని వ్యక్తం చేశారు. పార్టీ రహితంగా మున్సిపల్ ఆఫీసు కు తాను వచ్చినప్పుడు అపూర్వ స్వాగతం పలికారని అందరికీ ధన్యవాదాలు తెలిపారు. టిడ్కోకి సంబంధించి ప్రారంభోత్సవ కార్యక్రమం చేసినప్పుడు తాను మంత్రి నారాయణను మూడు అంశాలపై విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఎస్సీ సబ్ ప్లాన్ రూ ఐదు కోట్లు అడిగామని పేర్కొన్నారు. దీంతో 1. 50 కోట్లు మంజూరు చేశారని తక్షణమే జీవో విడుదల చేసినట్లు తెలిపారు. వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 2.90 కోట్లు మంజూరు అయ్యాయని రెండు రోజుల్లో ఉత్తర్వులు వస్తాయని పేర్కొన్నారు. మార్చిలో శంకుస్థాపన కార్యక్రమం చేస్తామని పేర్కొన్నారు. ఈ కౌన్సిల్ ఉండగానే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కోటి 50 లక్షలు క్రీడా ప్రాంగణాలు తీర్చిదిద్దేందుకు నిధులు మంజూరు అవుతున్నాయని తెలిపారు. కౌన్సిల్ సభ్యులు ఆలోచన చేసి వీటిని ఎక్కడ ఏర్పాటు చేయాలనేది ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు. అవుట్డోర్, ఇన్ డోర్ స్టేడియంలో నిర్మాణం చేసి వాటిని ప్రజలకు ఉపయోగకరంగా ఉంచేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. మండపేట నియోజకవర్గం లో నిష్ణాతులైన వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారని వారందరితో చర్చించి ఈ స్టేడియంలో నిర్మాణాలు ఏ విధంగా చేపట్టాలనే దానిపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. యువతకు క్రీడల్లో ప్రాధాన్యత ఇచ్చేందుకు స్టేడియం లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మండపేట మున్సిపాలిటీ గ్రేడ్ 2 నుండి స్పెషల్ గ్రేడ్ గా నాలుగు రోజుల్లో మార్పు చేశారని పేర్కొన్నారు. దీనికి మంత్రి నారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండపేట నియోజకవర్గ విలీనంకు సంబంధించిన పలు ఆసక్తికరమైన అంశాలను ఆయన వెల్లడించారు. డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొందరు మండపేట వెళ్ళిపోతే తమకు ఆదాయం ఉండదని చెప్పారన్నారు. దీనివలన నష్టమని కొన్ని పత్రికల్లో రావడంతో జేఏసీ కన్వీనర్ కామన ప్రభాకర్ రావు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వాటిని ఖండించారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ వివివి చౌదరిని ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు తానే పంపానన్నారు. అలాగే ఏడిద కు చెందిన పారిశ్రామికవేత్త బివిస్సార్ కూడా ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి విలీన అంశాన్ని ప్రస్తావించారని పేర్కొన్నారు. కొంతమంది అడ్డుపడాలని ప్రయత్నాలు చేశారని అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి విలీన ప్రక్రియను సక్రమంగా జరిగేలా చేశారని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. అడిగిన వెంటనే అన్ని మండలాల ఎంపీపీలు జడ్పీటీసీలు సర్పంచులు తీర్మానాలు చేసి ఇచ్చారన్నారు. మండపేట మున్సిపాలిటీ కౌన్సిల్లో ఏకగ్రీవ తీర్మానం చేసి విలీనానికి సహకరించిందని తెలిపారు. 43 గ్రామాల సర్పంచులకు ప్రజాప్రతినిధులందరికీ ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ముఖ్యంగా కేదార్లంక అద్దంకివారిలంక ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్ గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ తరతరాలు జోగేశ్వరరావు పేరు చెప్పుకుంటారన్నారు. ముఖ్యంగా మండపేటలో డిజిటల్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించాలని కోరారు. దీనికి కమీషనర్ టివి రంగారావు స్పందిస్తూ ఈ నెల 8,9 తేదీల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తామని చెప్పారు.

### సంక్షేమ పథకాలలో భాగంగా
# పేదలకు భరోసా ఎన్టీఆర్ పెన్షన్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా ప్రతినెల ఎన్టీఆర్ పెన్షన్ అందిస్తోంది. ఇది పేద ప్రజలకు ఎంతో భరోసా కల్పిస్తుందని సీనియర్ టిడిపి నాయకులు గుబ్బల మూర్తి అన్నారు.ప్రతి నెల 1వ తేదీన అందించే పెన్షన్ నూతన సంవత్సర కానుకగా జనవరి నెల పెన్షన్ ఒక రోజు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం అందించాలని నిర?యించింది.కొత్తపేట నియోజక వర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు కొత్తపేట సచివాలయం 2 పరిధిలో సచివాలయ వెలోర్ అసిస్టెంట్ అధికారితో కలిసి సీనియర్ టిడిపి నాయకులు గుబ్బల మూర్తి పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. పెన్షన్ దారులను కలిసిన సందరరేలో వారికి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పెన్షన్ దారులు పెన్షన్ అందుకునేటప్పుడు ఎప్పటిలాగే వారి ముఖంలో ఆనందం చూసామని మూర్తి తెలిపారు.క్రమం తప్పకుండా ప్రతి నెల తెల్లవారకముందే పెన్షన్ పంపిణీ చేస్తున్న కూటమి ప్రభుత్వానికి పెన్షన్ దారులులు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

### రాయవరంలో యువకుల ముందస్తు
# నూతన సంవత్సర వేడుకలు

### నూతన సంవత్సర వేడుకలలో భాగంగా వృద్ధులు, వితంతువులకు ఆహార వితరణ



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సర ఆరంభ వేడుకలలో భాగంగా వృద్ధులు, వితంతువులకు ఆహార వితరణ జరిగించి దళితవాడ యువకులు సంతోషం వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో గల స్థానిక దళితవాడ లోని యువకులు వార్డు మెంబర్ లంక చందు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వృద్ధులు,వితంతు మహిళలకు ఆహారాన్ని అందిస్తూ వారికి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లంక చందు మాట్లాడుతూ యువకులంతా కలిసి తమకున్న దానిలో కొంత సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో గత 5 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్త విజయ్ కుమార్, ఉందుర్తి సత్యన్నారాయణ, పలివెల నాగేశ్వరరావు, పలివెల సుధీర్, పలివెల సురేష్, గొర్త చంద్రశేఖర్, మచ్చానాని, లంక ప్రకాష్, వల్లూరి నాని, భాస్కర్, ప్రకాష్, యాకోబు, చిన్న చందు, తదితర యువకులు పాల్గొన్నారు.

# పియంపి క్యాలెండరు ఆవిష్కరణ



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** సాయితేజస్వి ఆర్ధోఫెడిక్ న్యూరాలజీ-ఫిజియోథెరపీ ముద్రించిన క్యాలెండరు పియంపి రాష్ట్ర నాయకులు కోన సత్యనారాయణ ఆవిష్కరించారు.డాక్టర్ యువకృష్ణ, డాక్టర్ సాయితేజస్విప్రారంభించారు. సాయి తేజస్వి ఆర్థోపెడిక్ ఫిజియోథెరపీ క్లినిక్‌లో కొత్త సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. జిల్లా పీఎంపీ గౌరవ అధ్యక్షులు బళ్ళా వెంకట రమణ,మండల పీఎంపీ కార్యదర్శి ఇరవాడ రవికుమార్, కోశాధికారి వానపల్లి కనకరాజు, గాలింకి నాగేశ్వరరావు సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మండల పరిషత్తు సమావేశాల మాటలు ఉత్త నీటి మూటలు...!

### అక్కరకు రాని సమావేశాల చర్చాసమీక్షలు - ప్రోటోకాల్ విరుద్ధంగా అనధికారిక హాజరీలు
### చూసీ, చూడనట్టు ఎంపీడీవోల కపటనాటకం - గైర్హాజరీలపై అధికారుల అచేతనం - సభా నిర్వహణలో పట్టు కోల్పోతున్న ఎంపీడీవోలు




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల ప్రజా పరిషత్తు మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ సర్వసభ్య సమావేశాలు చర్చలు, సమీక్షలు, హామీల మాటలు నీటి మూటలుగా మిగిలి పోతున్నాయి. ఏడాదిలో నాలుగు దఫాలుగా నిర్వహించే సమావేశాల్లో ఒకటి వార్షిక బడ్జెట్ సమావేశమైతే మిగతా మూడూ సాధారణ సమావేశాలు. సమావేశం ఏదైనా అరుపులు, కేకలు, ఎవరేం మాట్లాడుతున్నారో అర్థం కాని గందరగోళమే. ఏతా వాతా ఏటికి ఒక సారైనా మచ్చుకైనా ఆరోగ్యకరమైన వాతావరణంలో అర్ధవంతమైన చర్చ, ప్రజా ప్రయోజనకరమైన సమీక్ష జరిగిందేమీ లేదు. సోమవారం 22.12.2025 న 2026-2027ఆర్థిక సంవత్సరానికి రూ. 26,30,92,000 ఆదాయం (వస్తుందని భావిస్తూ)తో వార్షిక అంచనా బడ్జెట్టును మండల ప్రజా పరిషత్తు పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ మొత్తంలో అంచనా వ్యయం రూ. 263030900లు పోనూ మిగిలిన రూ. 61,100 ను మిగులుగా చూపుతూ బడ్జెట్టును ఖరారు చేసారు. ఐతే ఈ బడ్జెట్టును సభలో చదివి వినిపించారే తప్ప సంబంధిత పత్రాలను సభ్యులకు ఇవ్వలేదు. సభ్యులు కూడా అడిగి తీసుకోలేదు. వచ్చే 2026-2027 ఆర్థిక సంవత్సర బడ్జెట్టును ప్రకటించారే తప్ప గడిచిన 2025-2026 ఆర్థిక సంవత్సర బడ్జెట్టుకు సంబంధించిన ఆదాయం, వ్యయం వివరాలను ఎంపీడీవో గుత్తికొండ కిశోర్ సభలో వెల్లడించ లేదు. సరికదా సంబంధిత దస్త్రాలను సభకు తీసుకురాలేదు. ఈ గడిచిన 2025-2026 ఏడాది బడ్జెట్టులో ఆయా శాఖల వారీగా విడివిడిగా కాకుండా ఖండగుత్తగా మిగులు ఎంత..? అనేది సభకు తెలియని విషయం. 4ఆ మిగులు ఎందుకు ఉంది. దానిని ఎందుకు సద్వినియోగం చేసుకోలేకపోయాం అనే విషయాలు సభ్యులకు అక్కర్లేని విషయం గనుక ప్రశ్నించిన నాథుడు లేడు. అసలు వార్షిక బడ్జెట్టు అనేదే అంకెలతో కూడిన బ్రహ్మ పదార్ధం. అందుకే సభ్యులు బడ్జెట్టుపై నోరెత్తి ప్రశ్నించరు. పూర్వపు అందరు ఎంపీడీవోలదీ తీరు ఒక్క ఎత్తు ఐతే ప్రస్తుతం ఎంపీడీవో గుత్తికొండ కిశోర్ ఒక్కరిదే మరొక ఎత్తు. పూర్వపు ఎంపీడీవో లు బడ్జెట్ పత్రాల్లో గణాంకాల్లో కోట్లు, లక్షలు, రూపాయల వివరాలు అర్ధమయ్యేలా సంఖ్యల అంకెలు మధ్యలో కామాలను నమోదు చేస్తే ఎంతో అనుభవం ఉండి ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్న తాజా ఎంపీడీవో మాత్రం సంఖ్యల్లో కామాలు, ఫుల్ స్టాప్ లు లేకుండా చేసి బడ్జెట్ అంకెలను అర్ధంకాని బ్రహ్మ పదార్థపు గారడీ సంఖ్యలుగా మార్చి పారేసారు. తానెంతో నిబద్ధత కలిగిన అధికారినని తన కింద కార్యదర్శుల తప్పులను ప్రోత్సహించనని పాత్రికేయులతో సందరానుసారంగా చెప్పే ఈయన బడ్జెట్టు సమావేశానికి అనధికారికంగా హాజరైన వారిని చూసీ, చూడనట్టు ఎంపీడీవో కపట నాటకాన్ని ప్రదర్శించారు. సభ నుంచి బయటకు పంపడంలో ఘోరంగా విఫలం అయ్యారు. అంతే కాదు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు గొల్లుమంటూ చెప్పుకున్న తమ సమస్యల్ని పరిష్కరించడానికి సభకు లిఖితంగానే సమర్పించాలని, వాటినే పరిగణన లోనికి తీసుకుంటామని ఖరాఖండిగా చెప్పలేక తన అచేతనను నిరూపించు కున్నారు. అందరు సభ్యులు, సర్పంచులూ ఒక్క సారిగా ఒకరి మాటలకు మరొకరు అడ్డు తగులుతూ కాకుండా ఒకరి తర్వాత ఒకరు లేచి నిలబడి మాత్రమే అర్ధవంతంగా మాట్లాడాలని, కూర్చుని, అందునా కాలు మీద కాలేసుకుని కూర్చుని మాట్లాడరాదని, సభా మర్యాదను పాటించాలని సభకు సూచించలేక పోయారు. ఇక విద్యుత్తు, నీటిపారుదల, అటవీ, పోలీసు, ఎక్సైజ్, పంచాయతీ రాజ్, ఉద్యాన, ఆర్టీసీ, రోడ్లు, భవనాల తదితర శాఖల అధికారులు గైర్హాజరీపై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని, ఆపై నోటీసులు కూడా ఇస్తామని తన కింది స్థాయి అధికారులకు కూడా సభాముఖంగా ఓ గట్టి హెచ్చరికను ఎంపీడీవో ఇవ్వలేక మెతక వైఖరిని ప్రదర్శించారు. శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్ మూడు నెలల ప్రగతిని వివరించారు. ఐతే పెదమల్లాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వైద్యుల నివేదికను సభలో ప్రవేశపెట్టాలని కోరలేదు. దీంతో వైద్యురాలు ఏలూరి సౌమ్యశ్రీ నిష్క్రియంగా సభ నుంచి నిష్క్రమించారు. పశు వైద్య శాఖ నుంచి మూడు నెలల కాలం నుంచి ఏ కొత్త పథకాలూ లేవని చెబితే కనీసం పశువులకు చేసిన వైద్య సేవలు ఏంటో చెప్పమని సభా నిర్వాహకునిగా ఎంపీడీవో ప్రశ్నించక పోడం విడ్డూరం. రెండేళ్ళుగా సభలో తీర్మానం చేసిన, వర్క్ ఆర్డర్లు పొందిన, పూర్తి చేసి పనులకు కూడా నిధులు విడుదల కావడం లేదని, ఇలాంటప్పుడు సమావేశాల తీర్మానాలకు విలువేదీ ?, గ్రామాల్లో ప్రజలకు మా మొహం ఎలా చూపించం ?, లక్షలు ఖర్చు పెట్టి ఎన్నికల్లో గెలిచాం. ఒక ఏడాది మాత్రమే ఎంపీటీసీ సభ్యుల గౌరవ వేతనాలను చెల్లించారు. నాలుగు ఏళ్ళుగా విడుదల చేయడం లేదు. గౌరవ వేతనానికి కూడా దిక్కే లేకపోతే ఎలా.? అని అన్నవరం, కొంతంగి కొత్తూరు ఎంపీటీసీ సభ్యులు దడాల సత్యనారాయణ, నడిగట్ల వీర్రాజు (నానాజీ), అన్నవరం, గౌరంపేట సర్పంచులు శెట్టిబత్తుల కుమార్ రాజా, రామిశెట్టి ఏసుబాబులు ప్రశ్నించగా సభా నిర్వాహకుడు, సభా సమన్వయకర్తగా ఈ వేతనాల చెల్లింపులో ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తోందో ఎంపీడీవో వివరణ బదులివ్వాల్సింది పోయి దానికి బదులుగా మౌనం వహించారు. మా పంచాయతీ కార్యదర్శి కొంత కాలంగా సచివాలయానికి రావడం లేదు. కార్యాలయంలో దస్త్రాలను అందుబాటులో ఉంచడం లేదు. తుని వద్దే అట్టి పెట్టుకున్నాడు. కనీసం పంచాయతీ సమావేశాలను నిర్వహించడం లేదని గౌరంపేట సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు సభలో పెద్ద పంచాయతీయే చేసారు. సదరు కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామని గానీ, మందలి స్తామని గానీ, షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని గాని, కనీసం ఆయన్ని బదిలీ చేస్తామని కానీ ఎంపీడీవో గుత్తికొండ కిశోర్ సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేదు. దీనికీ బుద్ధ మౌనమే పాటించారు. రాను రానూ సభా నిర్వహణలో ఎంపీడీవోలు పట్టు కోల్పోతున్నారు. ఉద్యోగ విరమణకు కాలు చాపుకుని కూర్చున్న ఎంపీడీవోల సంగతి ఇక వేరే చెప్పాలా...??!!

# గత పుష్కరాల్లో జరిగిన పొరపాట్లు జరగనీయకండి

### రాజమండ్రిని"రాజమండ్రి" గా మార్చి మా ఆత్మ గౌరవాన్ని కాపాడండి ..
### 2027 -రాజమండ్రి పుష్కరాల సందర్బంగా పేపర్ మిల్లు ను ముందుగా మూసి వేయండి.. - మేడా శ్రీనివాస్, ప్రభుత్వానికి నివేదిక



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 2015 పుష్కరాల్లో జరిగిన పొరపాట్లు అవకతవకలు ఈ పుష్కరాల్లో జరగనీయకండి, అసాంఘిక రాజ రాజ నరేంద్రుని అభిలాష మేరకు ఏర్పడిన “రాజమహేంద్రవరం” పేరును “రాజమండ్రి”గా పేరు మార్చి అధికారిక ప్రకటన చేసి ప్రస్తుత రాజమండ్రి ప్రజల ఆత్మగౌరవానికి బాసటగా నిలవాలని రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. మీడియా సమావేశంలో మేడా శ్రీనివాస్ మాట్లాడుతు ది 23-7-2027 తేదిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజమండ్రికి పుష్కరాలు నిర్వహించుటకు ముహూర్తం ఖరారు చేసారు.ఈ దఫా రాజమండ్రి పుష్కరాలు ప్రయాగ్ రాజ్ లో జరిగిన కుంభమేళా తరహాలో ప్రపంచ వ్యాప్తంగా 10 కోట్ల మంది భక్తులు హాజరవుతారని ప్రభుత్వ అంచనాలు చెపుతున్నాయాన్నారు . 2015 రాజమండ్రి పుష్కరాల్లో జరిగిన పొరపాట్లు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లుతో పాటుగా దైవ భక్తి , అనుభవం గల అధికారులను రాజమండ్రి పుష్కరాలకు నియమించాలన్నారు . ప్రపంచంలోనే అత్యంత ప్రాముఖ్యత గల రాజమండ్రి పుష్కరాలకు ప్రభుత్వం ఆరోగ్య భద్రతా ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలన్నారు. రాజమండ్రి ప్రజల అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లును పుష్కరాలకు 3 నెలల ముందస్తుగానే మిల్లును మూసేయాలన్నారు. కోట్లాది మంది భక్తులు గోదావరి స్నానాలు ఆచరిస్తారని, మిల్లు ద్వారా విడుదలయ్యే అతి ప్రమాదకర రాసాయనాలు గాలి, నీటి లోను కలుషితమయ్యి భక్తులు ఆరోగ్యాలు క్షీణించే ప్రమాదాలు సంభవిస్తాయని, వాయు కాలుష్యం కూడా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తాయాన్నారు . భక్తులు రద్ది పెరిగే కొద్ది ప్రయాగ్ రాజ్, కేరళ, కర్ణాటకలో కొత్త కొత్త వైరస్ లు అక్కడ ప్రజలను భయపెట్టాయని, వైద్యులు సైతం చేతులెత్తేసి ప్రాణ నష్టానికి కారణం అయ్యారన్నారు. అలాటి పరిస్థితులు రాజమండ్రి పుష్కరాల్లో తేలెత్తకుండా ఉండాలంటే ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పేపర్ మిల్లును ముందుగా మూసి వేసి ప్రజల ఆరోగ్యాలకు ప్రభుత్వం అండగా నిలవాలని , భక్తులు రద్దిని ఉగ్రమూకలు గమనించి అవాంచనీయ విద్రోహ ఘటనలకు కుట్రలు చేసే ప్రమాదం వుందని గమనించాలన్నారు. నిఘా వ్యవస్థలను పూర్తి స్థాయిలో పటిష్ట పరచలన్నారు. 2015 సంవత్సరంలో జరిగిన రాజమండ్రి పుష్కరాల సందర్బంగా అప్పటి ముఖ్యమంత్రి వర్యులు ఆయన తమరు (శ్రీ నారా చంద్రబాబు నాయుడు) అప్పటి అధికారుల సమాచారం మేరకు రాజమండ్రి గా ఉన్నటువంటి పేరును “రాజమహేంద్రవరం”గా రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ వేదికగా పేరు మార్చి ప్రకటన చేసారు. నిజానికి ప్రస్తుత రాజమండ్రి అతి పురాతనమైన సాహితీ నగరంగా పేరుంది. కళలకు, దార్మిక సేవలకు, దేశ భక్తి గల యుద్ధ నైపుణ్యాలకు ఎంతగానో పేరు గాంచిన నగరం. యజ్ఞ - యాగలకు పుట్టినిల్లు రాజమండ్రి అని గ్రహించాలి. నన్నయ్య, తిక్కన వంటి ఎందరో కవులు సంచరించిన నేల రాజమండ్రి . రాజ రాజ నరేంద్రుని కాలం కన్నా ముందు 2000 సంవత్సరాల పై భడిన పురాతన గొప్ప చరిత్ర ప్రస్తుత రాజమండ్రి దని, రాజమండ్రి నగరాన్ని ఎవరో ఈనాం గానో, బహుమానం గానో, దయ తోనో ఇచ్చిన నగరం కాదని ప్రభుత్వం పెద్దలు భావించాలి. రాజమండ్రి పేరుకు చివర “వరం” అని చేర్చి రాజమహేంద్రవరం అంటు రాజమండ్రి ప్రజల ఆత్మగౌరవాన్ని గాయపరచటం అన్యాయమైన చర్య. రాజ రాజ నరేంద్రుని అభిలాష మేరకు ఏర్పడిన రాజమహేంద్రవరం కు రాజమండ్రి పురాతన చరిత్రకు ఎట్టి సంబంధం లేదు . కూతురుతో సమానం అయిన కన్న కొడుకు భార్య చిత్రాంగి పై చెడు దృషితో మనసు పారేసుకుని సొంత బిడ్డ సారంగుడును హతమార్చిన నీచ చరిత్ర రాజ రాజ నరేంద్రుడుదని, అతని కాలం నాటి కన్నా ముందు కాలం రాజమహేంద్రవరం ను క్షత్రియులు, రాజులు, నవాబులు, మోఘల్లు, నైజాం , డచ్చి వారు , ఆంగ్లేయులు వరకు పాలించిన ఆ నాటి “రాజమండ్రి” “ “రాజమందిర్” అను నామాలతో ఎంతో ఘనంగా ప్రసిద్ధి గల నగరం రాజమండ్రి అని అధికారిక వర్గాలు గుర్తించాలి.

ప్రభుత్వానికి కొన్ని సూచనలతో ఒక నివేదిక ను పంపించటం జరిగింది ..

(1) 2027 - రాజమండ్రి పుష్కరాలకు కోట్లాది మంది భక్తుల రద్దిని గమనించి జల వాయు కాలుష్యాల నుండి ప్రజల ఆరోగ్య భద్రతా దృష్ట్యా ఏపి పేపర్ మిల్లును 3 నెలలు ముందుగా నిలిపి వేయుటకు తక్షణ ఆదేశాలు జారి చేయాలి .

(2) పటిష్టమైన స్నాన ఘట్టాల నిర్మాణానికి నిపుణుల బృందంతో ప్రణాళికలు సిద్ధం చేయాలి

(3)పుష్కర భద్రతా ఏర్పాట్లు, ఇతర అభివృద్ధికి సంబందించి స్థానికులు తోను , ఇతర రాజకీయ పార్టీ లతోను ఒక అధికారిక అఖిలపక్ష కమిటీని నియమించాలి .

(4) 2027- రాజమండ్రి పుష్కరాలకు సంబందించి అనుభవజ్ఞులు, దైవభక్తి గల ఉన్నత అధికారులను / అధికారులను నియమించగలరు.

(5) 2027- రాజమండ్రి పుష్కరాలకు సంబందించి ట్రాఫిక్ క్రమ బద్దీకరణకు, వాహన పార్కింగ్ ఏర్పాట్ల కోసం 6 నెలల ముందు నుండి పక్కా ఏర్పాట్లను సిద్ధం చేయగలరు.

(6) మెరుగైన ప్రత్యేక పారిశుద్ధ్య ఏర్పాట్లను బాధ్యతతో నిర్వహించగల వైద్య బృందాలను ఎంపిక చేసే విధంగా తగు ఏర్పాట్లను అమలు చేయగలరు.

(7) ఏ విధమైన ఆపశృతులు, ప్రమాదాలు, నేరాలు, కుట్రలకు తావు లేని విధంగా నిరంతరం అదునాతన కెమెరా లతో బాధ్యతలు నిర్వహించగల పర్యవేక్షకులను ముందుగానే ఎంపిక చేసే విధంగా చర్యలు చేపట్టగలరు. మెరుగైన భద్రత గల రవాణా ఏర్పాట్లను పరిశీలించగలరు.

(8) మత పరమైన విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా కొన్ని ఉగ్ర శక్తులు భక్తులు , సామాన్య ప్రజలు తినే ఆహారాల్లోను , ఖర్జురపు పండ్ల లోను , నీటి లోను ఒక రకమైన విష ప్రధార్ధాలు కలిపి విక్రయిస్తున్నట్టు ప్రయాగ్ రాజ్ కుంభమేళాలో వెలుగులోకి వచ్చిన ఘటనలు రాజమండ్రి పుష్కరాల్లో వెలుగు చూడకుండా ముందస్తు నిఘా చర్యలు చేపట్టగలరు .

(9) భక్తుల రద్దీని గుర్తించి అన్ని స్నాన ఘట్టాలకు ఒకే విధమైన ప్రాధాన్యత వుండే విధంగా ప్రచార సాధాన మాధ్యమాలను వినియోగించి భక్తుల మనోభావాలకు దగ్గరగా వుండే విధంగా పిఠాదిపతులతోను, విజ్ఞులు, పండితులు తోను అధికారిక ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారాలను ఆధ్యాత్మకంగా చేయించగలరు.

(10) 2015 - రాజమండ్రి పుష్కరాల సందర్బంగా ఆర్ట్స్ కాలేజీ ప్రాగణం వేదికగా రాజమండ్రి పేరును “ రాజమహేంద్రవరం “ గా మార్చిన ఆనాటి అధికారిక ప్రకటనను రద్దు చేసి గత చరిత్ర అంత ఎంతో వైభవం గాను , వీరొచితంగాను ప్రాచుర్యం పొందిన మా రాజమండ్రి నగరానికి “ రాజమండ్రి “ “ రాజమందిర్ “ అను పేర్లలో ఒక నామాన్ని 2027 రాజమండ్రి పుష్కరాల సందర్బంగా అదే ఆర్ట్స్ కాలేజీ వేదిక ద్వారా శ్రీ నారా చంద్రబాబు నాయుడు వారు అధికారిక ప్రకటన చేసి రాజమండ్రి ప్రజల మనోభావాలకు అనుగుణంగా మన్ననలు పొందగలరని ఆశిస్తున్నాము.

(11) రాజమండ్రి లేక రాజమందిర్ అను పురాతన సాహితీ నగర పేరును ప్రకటన అనంతరం రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ నుండి అధికారిక తీర్మానం జరిపించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో అధికారికంగా గెజిట్ ప్రకటన అమలు చేయగలరు.

(12) కేరళ - కర్ణాటక రాష్ట్రాలలో నీటిలో ఒక రకమైన ప్రమాదకర బ్యాక్టిరియా చెవి, ముక్కు రంధ్రాల నుండి శరీరాల్లోకి ప్రవేశించి మరణాలకు దారి తీస్తున్న ఘటన ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది . వైద్యులు సైతం ఈ ప్రమాదకర బ్యాక్టిరియా నుండి కాపాడలేము అంటు చేతులు ఎత్తేస్తున్నారు అని గమనించి తగు ఆరోగ్య భద్రతా ఏర్పాట్లను చేయగలరు.

(13) ఈ మధ్య కాలంలో ఢిల్లీ రెడ్ పోర్ట్ వద్ద కొంతమంది ముష్కరులు జరిపిన కార్ బాంబ్ ఆత్మహుతి దాడిలో జరిగిన కుట్రలను నిశితంగా పరిశీలించి తగు పూర్తి భద్రతా ఏర్పాట్లను 2027 - రాజమండ్రి పుష్కరాల్లో అమలు చేయగలరు .

(14) ఎన్. ఐ. ఏ. వంటి దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేఛతో కూడిన అధికారాలను అప్పగించి భక్తులు , సామాన్య ప్రజల ప్రాణాలకు పూర్తి స్థాయి రక్షణ, భరోసా కల్పించాలాన్నారు. ఈ మేరకు రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టి నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నివేదికను సమర్పించటం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యాల భద్రత కోసం పేపర్ మిల్లును 3 నెలల ముందుగా నిలిపివేయాలి . రాజమండ్రి ప్రజల మనోభావాలు, ఆత్మగౌరవం కోసం రాజమహేంద్రవరం పేరును “ రాజమండ్రి”గా ప్రకటించాలి. ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజల ఆరోగ్యాలకు , రాజమండ్రి ప్రజల మనోభావాలకు, ఆత్మగౌరవానికి భాద్యత వహించి మేము కోరిన విధంగా పాలనా బాధ్యతలను నిర్వహిచాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ పెండ్యాల కామరాజు, కొత్తపల్లి భాస్కర రామం, డి వి రమణమూర్తి , దోషి నిషాంత్, బర్ల ప్రసాద్, ఆర్ కే చెట్టి, ఎమ్‌డి హుస్సేన్, వర్ధనపు శరత్ కుమార్, దుద్దే త్రినాద్, కారుమూరి యుగంధర్ ,గుడ్ల దుర్గా ప్రసాద్, బసా సోనియా, మేడిచర్ల శ్రీనివాసరావు, కొప్పాడ రామరాజు, వాడపల్లి జ్యోతిష్, ద్వాదశి శ్రీనివాసరావు, కొల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### పేద ప్రజల ఆరోగ్యం కోసం

# కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

- ♦ నా నియోజకవర్గంలో రూ.70కోట్లతో పనులు
- ♦ సీఎం సహాయ నిధి నుంచి రూ.3కోట్ల సాయం
- ♦ వైసీపీ పాలనలో అప్పులు తెచ్చి కూడా అభివృద్ధి చేయలేదు
- ♦ రాష్ట్రాన్నివైసిపి అధోగతి పాలు చేసిందని చాలక దుష్ప్రచారమా
- ♦ రప్పా రప్పా అని మేమూ అంటే వైసిపి వాళ్ళు తిరగగలరా?
- ♦ పుష్కరాల పేరుతో రూరల్ నియోజకవర్గానికి అభివృద్ధి జరగాలి
- ♦ విలేకరుల సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పేద ప్రజల ఆరోగ్యం కోసం కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ.. కూటమి అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోకపోయినప్పటికీ అభివ ృద్ధి , సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. గత వైసిపి హయాంలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి, అభివ ృద్ధిని పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. బుధవారం ఉదయం గోరంట్ల తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇచ్చిన హామీలు, ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్ హయాంలో 8లక్షల కోట్ల రూపాయల అప్పు తెచ్చి కూడా అభివ ృద్ధి గాలికొదిలేశారని ఆయన విమర్శించారు. ప్రధాని మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు రాష్ట్ర అభివ ృద్ధి కోసం శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఇక్కడ అమలవుతున్నాయని గోరంట్ల చెప్పారు. ఒకపక్క చంద్రబాబు మరోపక్క లోకేష్ అన్నిచోట్లా తిరుగుతూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నారని తద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చూస్తున్నారని గోరంట్ల అన్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా సరే, ఎక్కడా అభివ ృద్ధి సంక్షేమం ఆగడం లేదన్నారు. పెన్షన్లు ఒకరోజు ముందే ఈరోజే ఇచ్చేశామని ఆయన చెప్పారు. తన నియోజక వర్గంలో రూ 70కోట్ల పనులు జరుగుతున్నాయని, సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ 3కోట్లు తీసుకొచ్చామని ఆయన తెలిపారు. ఈరోజు 30మందికి 20లక్షల 90వేల రూపాయలకు పైగా చెక్కులు అందించామని గోరంట్ల తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఆరోగ్య కోసం లబ్ధి దారులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామన్నారు. దాదాపు 60రకాల పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంటే వైసిపి దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్రాని భ్రస్టు పట్టించిన వారు ఆక ృత్యాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. జగన్ బెదిరింపులతో పెట్టుబడిదారులు, పరిశ్రమలు రాష్ట్రం నుండి పారిపోయాయని, కేసులతో అందరినీ వేధించారని, చివరకు అక్రమ కేసులతో చంద్రబాబును అరెస్టు చేయించారని గోరంట్ల పేర్కొంటూ, అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు. 175 సీట్లు గెలుస్తానని 11 సీట్లకు ఎందుకు పడిపోయావు అనే ఆలోచన జగన్ కు ఉందా అని ఆయన ప్రశ్నించారు. పోలవరం, అమరావతిని జగన్ భ్రష్టు పట్టించారని, తిరుపతిని సైతం భ్రస్టు పట్టించి, , ఆస్తులు కొల్లగొట్టారని గోరంట్ల విమర్శించారు. అధికారం లేకున్నా ఆగడాలు ఆగలేదని, రప్పా రప్పా అని కత్తులు పట్టించి, నవ్వుతున్నారని గోరంట్ల ధ్వజమెత్తారు. మేము అధికారంలో ఉన్నాం మేము కూడా రప్పా రప్పా అంటే మీరు రోడ్లపై తిరగగలరా అని గోరంట్ల ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన అన్నారు. మళ్ళీ వచ్చేస్తాం అని జగన్ చెప్పుకోవడం వింతగా ఉందని గోరంట్ల పేర్కొంటూ జగన్ మళ్ళీ రానేరాడని, కూటమి కలిసికట్టుగా జగన్ ను అధికారంలోకి రాకుండా అడ్డుకుంటుందని అన్నారు. టిడిపి బిజెపి, జనసేన కలసి ఉంటాయని, మరో 20ఏళ్ళు కూటమి అధికారంలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. జగన్ జైలు పక్షి, బెయిల్ పక్షి అని, జగన్ వెళ్ళేది జైలుకే అని ఆయన వ్యాఖ్యానించారు. కార్పొరేషన్ ఎన్నికలు ఏప్రిల్ నెలలో జరిగే అవకాశం ఉందని గోరంట్ల సూచించారు. ఎన్నికలు జరపడానికి నా వంతు క ృషి చేస్తున్నానని ఆయన అన్నారు. గ్రామాలను విలీనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాల్లో సరైన రోడ్లు, మౌలిక వసతులు లేవని ఆయన గుర్తుచేసారు. స్థానిక సంస్థలతో పాటు కార్పొరేషన్ కి ఎన్నికలు జరిపించడానికి కసరత్తు జరుగుతుందన్నారు. పుష్కరాల కోసం సిటీ, అలాగే రూరల్ నియోజకవర్గాలు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని, పుష్కరాల పేరుతో రూరల్ నియోజకవర్గానికి అభివ ృద్ధి జరగాలని నా కోరిక అని గోరంట్ల చెప్పారు. మహాకుంభమేళాకు సహకరించిన విధంగానే పుష్కరాలకు కూడా కేంద్ర సహకారం కూడా చాలా అవసరం అన్నారు. మాస్టర్ ప్లాన్ వేసేటప్పుడు ఇంటర్లింక్ ఉండాలని ప్రతిపాదించాను. విలేకరుల సమావేశంలో ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, కడియం మండలం తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం,రాష్ట్ర కుమ్మరి శాలివాహన సంఘం డైరెక్టర్లు పండురి అప్పారావు,దాలిపర్తి వేమన,తలారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్ దినేష్ కుమార్‌కి వినతి పత్రం అందించిన

# ఆదివాసీ జేఏసీ నాయకులు

### ఆర్ అండ్ ఆర్ కాలనీలలో సమస్యలు పరిష్కరించాలి



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్ చేశారు.ఏపీ ఆదివాసీ జేఏసీ ఆదివాసీ దేవీపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా సాగిన ఆదివాసీ సత్యాగ్రహ యాత్రలో ఏపీ ఆదివాసీ రాష్ట్ర వైఎస్ చైర్మన్ తెల్లంశేఖర్, రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రసార పోడియం శ్రీనుబాబు,మడకం బంగారు బాబు, మద్దేటి అంజిరెడ్డి, ఎస్.ప్రసాద్ లతో కలసి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు ఇచ్చిన హామీ ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చెయ్యాలని, 2025 మెగా డీఎస్సీలో రాజ్యాంగ విరుద్ధంగా నియమించిన నాన్ ట్రైబల్స్ టీచర్స్ ను మైదాన ప్రాంతాలకు పంపించాలని,ఆ పోస్టుల్లో స్థానిక ఆదివాసీ పట్టాభద్రులతో భర్తీ చేయాలని, షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలన సౌలభ్యం రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసిన పోలవరం జిల్లాలో పోలవరం షెడ్యూల్డ్ ప్రాంతాన్ని చేర్చి జిల్లాకు కారం తమన్న దొర పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.పై మూడు ప్రధాన డిమాండ్లతో నవంబర్ 9 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాల్లో చేపట్టిన ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర పోలవరం ప్రాంతాలలో పర్యటించి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని పోలవరం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయబద్ధంగా శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించి సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కి వినతి పత్రం ఇచ్చామన్నారు. దేవీపట్నం మండలంలోని డి.రావిలంక, పరగసాని పాడు, బోడిగూడెం, గుబ్బలం పాలెం, చిన్న రమణయ్యపేట,కోయల వీరవరం, నేలకోట, గొందూరు, నాగళ్ళపల్లి, సీతారం, మూలపాడు, దండంగి, గంగంపాలెం, మంటూరు ఆర్ అండ్ ఆర్ కాలనీ, చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీ మూలమెట్ట, మెట్ట వీధి, పెనికిలపాడు పునరావస కాలనీలో వ్యక్తిగత మరుగుదొడ్లు, త్రాగునీరు, ఎంపీపీ పాఠశాల నందు మరమ్మత్తులు చేయాలని, పోతవరం గ్రామం మెయిన్ రోడ్ నుండి ఆర్ అండ్ ఆర్ కాలనీ వరకు తారు రోడ్డు మొదలైన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2021 సంవత్సరంలో పునరావాస కాలనీలకు తరలించి మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. అక్కడి శుద్ధ శుద్ధ నీటిని తాగలేక ఐదారు కిలోమీటర్లు ప్రయాణించి 25 రూపాయలు చెల్లించి మంచినీళ్లు కొని తెచ్చుకుంటున్నారని అన్నారు.సత్యసాయి వాటర్ ట్యాంక్లు నిర్మించి మంచినీటిని అందించాలన్నారు. అన్ని సదుపాయాలు కల్పిస్తామని ప్రభుత్వం నమ్మించి ఆర్ అండ్ ఆర్ కాలనీలకు తరలించి ఆదివాసీలను తీవ్ర మానసిక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. భూమికి భూమి ఇస్తామని భ్రమలు పెట్టి ఇచ్చిన భూమికి పట్టాలి ఇవ్వలేదని, ఇచ్చిన పట్టాలకు భూములు చూపించలేదని ప్రతి నిర్వాసిత కాలనీలో ఈ సమస్య ఉందన్నారు. అలాగే తరలించిన గ్రామాల్లో బతుకుతెరువు లేక 30 నుండి 50 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించి రోజువారి పనులకు సీతానగరం,రాజమండ్రి, కడియం వంటి మైదాన ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీ పెనికిలపాడు గ్రామానికి గుర్ర గేదెలు,పులులు వస్తున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్తే ఈ గ్రామం నేషనల్ పార్కులోకి వస్తుందని మళ్ళీ ఖాళీ చేయాలని నిర్వాసితులు ఏపీ ఆదివాసీ జేఏసీ బృందం దృష్టికి తీసుకొచ్చారని మీడియా వారికి తెలియజేచేయటం జరిగింది. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ద్వారా తెలియజేయమన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ రాజమండ్రి చరిత్రలోనే ఒక రికార్డు

- పెన్షన్‌దార్లకు ఒక రోజు ముందుగానే నూతన సంవత్సర వేడుకలు
- ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను అర్హులకు పంపిణీ - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు అందుకుంటున్న వారికి ఒక రోజు ముందుగానే నూతన సంవత్సర వేడుకలు మొదలయ్యాయని, సీఎం రిలీఫ్ సహాయం రాజమండ్రి చరిత్రలోనే ఒక రికార్డు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 6వ డివిజన్‌లో ఆయన కూటమి నాయకులతో కలిసి ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను అర్హులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నెలా 1వ తేదీన పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతోందని, అయితే జనవరి 1వ తేదీన జరిగాల్సిన పంపిణీ నూతన సంవత్సరం సెలవు కారణంగా ఒక రోజు ముందుగానే అర్హులకు పెన్షన్లు అందించడం జరుగుతోందన్నారు. కొత్తగా మంజూరైన పెన్షన్లును అర్హులకు ఈ రోజు నుంచి ఇవ్వడం జరుగుతోందన్నారు. కాగా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చినా ప్రతి నెలా ఖచ్చితంగా ఒకటవ తేదీనే పెన్షన్లను అర్హుల ఇళ్ల వద్దకే వెళ్లి అందిచడం జరుగుతోందన్నారు. గడిచిన 18నెలల్లో ఇప్పటివరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 341 మందికి రూ.3.28 కోట్ల సాయం అందించామని, రాజమండ్రి చరిత్రలోనే ఇది ఒక రికార్డు అని అన్నారు. ఇది మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి పారదర్శకతకు నిదర్శనమన్నారు. గతంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కు కోసం ఏళ్ల తరబడి ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ప్రస్తుతం అలాంటిదేమీ లేదన్నారు. గత వైసిపి హయాంలో ఒక్కటంటే ఒక్క చెక్కు ఇచ్చిన దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడుకి మూడు చక్రాల సైకిల్ అందజేసిన టీ.కే విశ్వేశ్వర్ రెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఇన్నిస్ పేట రెడ్డిల పేట వద్ద రామాలయం నుండి రాములవారిని గరుడ వాహనంపై స్వామి వారిని నగర విధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం జిల్లా చైర్మన్ సబ్బేళ్ల విజయ దుర్గారెడ్డి చే సహాయార్థం మూడు చక్రాల సైకిల్ ను వికలాంగుడుకి తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ టి.కే విశ్వేశ్వరరెడ్డి చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో ఇన్నిస్ పేట రెడ్డిలు సంఘం పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# నేరాలు గణనీయంగా తగ్గాయి

### నిఘా వ్యవస్థల సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలను అరికట్టాం.. పోలీస్ వార్షిక నివేదిక : జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నిఘా వ్యవస్థల సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేరాలను అరికట్టగలిగాం, నేరాలు గణనీయంగా తగ్గుముఖం పడుతున్నాయని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిశోర్ చెప్పారు. వార్షిక నివేదికలో భాగంగా బుధవారం స్థానిక రిజర్వ్ పోలీస్ కల్యాణ మండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసు పెట్రోలింగ్ పెంచడం ద్వారా నేరస్తులను తగ్గించగలిగామని తెలిపారు. సీసీ టీవీ నెట్ వర్కులు, డ్రోన్లు, ఆటో మేటేడ్ నిఘా వ్యవస్థల సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేరాలను అరికట్టామని చెప్పారు. ఈ సందర్భంగా పోలీసు విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారికి ఎస్పీ చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్.బాల మురళి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### జర్నలిస్టుల జేఏసీ వినతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రెస్‌క్లబ్ ఎన్నికలను సక్రమంగా, పారదర్శకంగా నిర్వహణకు సహకరించాలి, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ బుధవారం మాజీ గుడా చైర్మన్, టిడిపి రాష్ట్ర పధాన కార్యదర్శి గన్ని కృష్ణను జేఏసీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. మోరంపూడి శుభం గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశం అనంతరం జేఏసీ ప్రతినిధులు గన్ని కృష్ణను కలసి ఎన్నికల వ్యవహారంపై తమ ఆందోళనలు తెలియజేశారు. త్వరలో నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు తెలిపారు. ఆ దీక్షకు తన మద్దతు తెలుపాలని ఆయనను కోరారు. విలేకరుల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ తోడుంటానని, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని గన్ని కృష్ణ భరోసా ఇచ్చినట్లు జేఏసీ నాయకులు పేర్కొన్నారు.

### బిజెపి కార్యాలయంలో

# ఘనంగా పిక్కి నాగేంద్ర జన్మదిన వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర జన్మదిన వేడుకలును పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాగేంద్ర మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలు నిర్వహించిన పార్టీ నేతలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడబాల రామకృష్ణ,రాష్ట్ర ఓబీసీ మోర్చా కాలేవు సత్య సాయిరాం, జిల్లా నాయకులు పాతూరి రవి, బండి సత్య ప్రసాద్, వీరా వీరాంజనేయులు, కాకరాల పవన్ కుమార్, మోహిని, మహిళా జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు,సూర్య ప్రభావతి డాక్టర్ ఉమా అతిరం టేక్ శంకర్, కందికొండ రమేష్, పడాలి నాగరాజు, దేవరమణ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# నా పదవిని నేను బాధ్యతగా వ్యవహరిస్తున్నాను

### టిడిపి నుండే మేయర్ అభ్యర్థి గెలుపు ఖాయం - చెప్పినవీ.. చెప్పనవీ కూటమి చేస్తుంది
### చంద్రబాబు, లోకేష్‌లు చాలా కష్టపడుతున్నారు - కంపెనీలు తెచ్చేందుకు.. ఉద్యోగాల కల్పనకు కృషి
### టిడిపి రాష్ట్ర పధాన కార్యదర్శి గన్ని కృష్ణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ ఎన్నికలు మరో మూడు నెలల్లో నిర్వహిస్తారన్న సమాచారం తనకు ఉందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుడా మాజీ ఛైర్మన్ గన్ని కృష్ణ వెల్లడించారు. స్థానిక గన్నీస్ శుభమస్తు కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గన్ని కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల పరీక్షల సమయంలో ఎన్నికలు నిర్వహించ రాదన్న ఉద్దేశంతో పంచాయితీలు, స్థానిక సంస్థల ఎన్నికలను పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యాక నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంద న్నారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం కార్పొరేషన్ ఎన్నికులను కూడా జరిపించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారన్నారు. కార్పొరేషన్ ఎన్నికల జరగకుండా అడ్డుకోవాలని ఎవరూ చూడటం లేదని, ఎవరైనా అడ్డుకోవాలని చూసినా ఎన్నికలు ఆగవన్నారు. 2027లో గోదావరి పుష్కరాలు నేపథ్యంలో నగరపాలక సంస్థకు పాలకవర్గం ఉంటే బాధ్యతల్లో వారూ కూడా పాలుపంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. మేయర్ అభ్యర్థి విషయంలో కూటమిలోని మంత్రి దుర్గేష్, ఎంపి పురంధేశ్వరిలతో కూడా తాను మాట్లాడానని, కూటమి తరపున మేయర్ అభ్యర్థి టిడిపి నుండే ఉండాలన్న అభిప్రాయం వక్తం అయ్యిందన్నారు. అంతిమంగా కూటమి నిర?యించిన వారే అభ్యర్థిగా ఉంటారన్నారు. ప్రజాభిప్రాయం మేరకే నిర?యాలు ఉంటాయన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో చెప్పినవీ, చెప్పనవీ కూడా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల తీసుకువచ్చి, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లు ఎంతగానో కష్టపడుతున్నారన్నారు. చంద్రబాబు తన స్థాయిని తగ్గించుకునీ మరీ రాష్ట్రం కోసం కష్టపడుతున్నారన్నారు. రాష్ట్ర కోసం డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చాలా కామ్‌గా పనిచేసుకుని వెళుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం దాదాపు 60 హామీలను అమలు చేసిందన్నారు. పింఛన్‌దారులు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో 31వ తేదీనే పింఛన్లు అందించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం పట్ల అంకితభావంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కొత్త పింఛన్లుతో పాటు మహిళలకు నెలకు రూ.1500 ఆర్థిక సాయం అందించే హామీని త్వరలోనే నెరవేర్చనుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటి చక్కబెట్టుకుని వస్తుందన్నారు. స్వయం ప్రకటిత ప్రతిపక్ష నేత రాష్ట్రప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీలో డజను మందే మిగిలినప్పటికీ ప్రజలను భయభ్రాంతులను చేసే విధంగా ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రంలోని ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, చాలా నష్టపోయారన్నారు. 11 సీట్లు పెట్టుకుని తాము అధికారంలోకి వచ్చేస్తామన్న ప్రగలాలు పలుకుతున్నారని, తాము అధికారంలోకి వస్తే రపారేఫ్పా నరికేస్తామంటూ డ్కెలాగ్‌లతో ప్రజలను భయభ్రాంతులుకు గురిచేస్తున్నారన్నారు. మాకు ఓటు వేస్తే మీ అంతు తేలుస్తా అన్న రీతిగా జగన్ మోహన్ రెడ్డి ప్రకటనలు ఉన్నాయన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాను చేయాల్సిన బాధ్యతలు నిర్వర్తిస్తున్నా నని, పిలిచిన ప్రతి కార్యక్రమానికి హాజరు అవుతున్నానన్నారు.

### క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో

# కట్టిపడేస్తున్న యంగ్ హీరోయిన్..

## సోషల్ మీడియాను షేక్ చేస్తున్న క్రేజీ వీడియో!

సినిమా ఇండస్ట్రీలోకి ఎంతోమంది ముద్దుగుమ్మలు వస్తుంటారు.. వెళ్తుంటారు. కానీ కొందరు మాత్రమే తమ క్యూట్ లుక్స్, ఎక్స్‌ప్రెషన్స్, నటనతో, అంతకుమించి సెలెక్టెడ్ క్యారెక్టర్స్‌తో కుర్రాళ్ల మనసు దోచుకుంటారు. సరిగ్గా ఇలాంటి క్రేజ్‌నే సంపాదించుకుంది ఈ యంగ్ హీరోయిన్. ప్రస్తుతం కెరీర్‌లో బిజీగా ఉంది కూడా. చిన్న సినిమాలతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి తన నటనతో ఆకట్టుకుంటోంది ఈ భామ. మంచి స్క్రిప్ట్‌లు సెలక్ట్ చేసుకుంటూ తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటోంది. చబ్బీ లుక్స్‌తో, స్వచ్ఛమైన నవ్వుతో తెలుగు ప్రేక్షకులకు ఇప్పటికే దగ్గరైన ఈ సుందరి, ఇప్పుడు సినిమాలతోనే కాదు సోషల్ మీడియా పోస్టులతోనూ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ముఖ్యంగా తాజాగా ఈమె షేర్ చేసిన వీడియో ఆకట్టుకుంటోంది.



**బయట సైలెంట్.. లోపల మాత్రం వయోలెంట్!**

సాధారణంగా ఈ బ్యూటీని చూస్తే చాలా సైలెంట్ గా కనిపిస్తుంది. కానీ ఈమె మనసులో ఎన్ని రకాల ఫన్నీ ఆలోచనలు తిరుగుతుంటాయో తాజా వీడియోలో బయటపెట్టేసింది. మనం ఎక్కడికైనా వెళ్ళినప్పుడు లేదా ఎవరైనా సీరియస్ గా మాట్లాడుతున్నప్పుడు మన ముఖం చాలా ప్రశాంతంగా కనిపిస్తుంది కానీ, మెదడులో మాత్రం ఏవేవో వింత ఆలోచనలు వస్తుంటాయి. సరిగ్గా అదే కాన్సెప్ట్‌ను ఈ చిన్నది తనదైన శైలిలో ఎంతో ఫన్నీగా ఆవిష్కరించింది. ఎదుటివారు ఏదో చెబుతుంటే ఈమె ఇచ్చే రియాక్షన్స్, మధ్యలో వచ్చే ఆ ఫన్నీ థాట్స్ చూస్తుంటే ఎవరైనా సరే నవ్వకుండా ఉండలేరు.

**నెటిజన్ల మనసు దోచుకుంటున్న ఎక్స్‌ప్రెషన్స్**

ఈ వీడియోలో ఆ ముద్దుగుమ్మ ఇచ్చిన హావభావాలు నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. "నిజమే కదా.. మన పరిస్థితి కూడా ఇలాగే ఉంటుంది" అంటూ చాలామంది కామెంట్స్ చేస్తున్నారు. కేవలం గ్లామర్ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇవ్వకుండా, ఇలాంటి రిలేటబుల్ అండ్ ఫన్నీ కంటెంట్‌తో ప్రేక్షకులకు మరింత చేరువవుతోంది ఈ చిన్నది. అందుకే ఈ వీడియో పోస్ట్ చేసిన కొద్దిసేపట్లోనే వేల సంఖ్యలో లైకులు, షేర్లతో దూసుకుపోతోంది. కింద ఉన్న వీడియోలో చకచకా టైప్ చేస్తూ ..'2026లో నాకు కావాల్సినవన్నీ లిస్ట్ రాసి దేవుడికి పంపిస్తున్నాను' అని సరదాగా పోస్ట్ రాసి పెట్టింది. అంతేకాదు, తన ఫ్రెండ్స్ కోసం పాపులర్ గేమ్ జిటిఎ 6 కూఅ 2026లో రిలీజ్ కావాలని కోరుకుంటున్నానని జత చేసింది.

**కెరీర్ పరంగా దూసుకుపోతున్న భామ**

తెలుగులో ఒక చిన్న సినిమాతో ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత వరుసగా పెద్ద ప్రాజెక్టులలో అవకాశాలు దక్కించుకుంటోంది ఈ నటి. కేవలం హీరోయిన్ గానే కాకుండా, నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా యువ హీరోల సరసన ఈమె కెమిస్ట్రీ బాగా వర్కౌట్ అవుతుండటంతో మేకర్స్ కూడా ఈమె వైపు మొగ్గు చూపుతున్నారు. ఒకవైపు సినిమాలు చేస్తూనే, మరోవైపు ఇలా సోషల్ మీడియా ద్వారా ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉండటం ఈమెకు ప్లస్ పాయింట్ అవుతోంది. మొత్తానికి తన మనసులోని 'ఫన్నీ థాట్స్' పేరుతో ఈ ముద్దుగుమ్మ చేసిన సందడి ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఈ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ క్వీన్ రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు అందుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.




బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట మొదలైందంటే ఆ పేరు వినబడాల్సిందే. డ్యాన్స్ లో గ్రేస్, ఫైట్స్ లో వేగం, నటనలో గాంభీర్యం.. ఇవన్నీ కలగలిపిన ఒకే ఒక్క పేరు అది. అభిమానం అంటే ఎలా ఉంటుందో దానికి ఎల్లలు ఉండవని, ఆయన ఫ్యాన్స్‌ను చూస్తే తెలుస్తుంది.అందుకు తగినట్టుగానే అభిమానుల కోసం ఆయన సినిమాలతోపాటు సామాజిక కార్యక్రమాలు కూడా చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ అగ్ర కథానాయకుడు అద్దం ముందు నిలబడి తనని తాను చూసుకున్నప్పుడు ఒక వింత అనుభూతికి లోనయ్యారట. పక్కన వాళ్ళు జోకులు వేస్తున్నా నవ్వు రాకపోవడం, లోపల ఏదో వెలితిగా అనిపించడంతో ఆయన వేసుకున్న ప్రశ్న ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "ఏంటి నీలో హాస్య గ్రంధులు చచ్చిపోయాయా?" అని ఆయన తనని తాను ప్రశ్నించుకున్నారట. ఇంతకీ ఆ ప్రశ్న వేసుకున్నది ఎవరో కాదు.. మన మెగాస్టార్ చిరంజీవి!

**హాస్యం కోసం వెతుకులాట**

రాజకీయాల కోసం సినిమా పరిశ్రమకు దాదాపు ఏడేళ్లు దూరంగా ఉన్న మెగాస్టార్, మళ్ళీ వెండితెరపై అడుగుపెట్టిన తర్వాత వరుసగా సీరియస్ రోల్స్ చేస్తూ వచ్చారు. 'ఖైదీ నెంబర్ 150', 'సైరా నరసింహారెడ్డి', 'ఆచార్య' వంటి చిత్రాల్లో నటించి మెప్పించినా కామెడీ చేసే స్కోప్ లేకపోవడంతో తనలోని అసలైన వింటేజ్ కామెడీ టైమింగ్ మరుగున పడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రం చేయాలని ఆయన అనుకుంటున్నారట.

**ఆ రెండు చిత్రాల రీమేక్‌పై మనసు**

రీసెంట్ గా ఒక క్రేజీ డైరెక్టర్ తో జరిగిన ఇంటర్వ్యూలో మెగాస్టార్ తన మనసులోని మాటను బయటపెట్టారు. తన కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ ఉన్నాయి. ఒకవేళ తన పాత సినిమాల్లో వేటినైనా మళ్ళీ రీమేక్ చేయాల్సి వస్తే, ఆ ఛాన్స్ ఎంచుకునేది కేవలం కామెడీ ప్రధానంగా సాగే సినిమాలనేనని స్పష్టం చేశారు. ఆ జాబితాలో 'దొంగ మొగుడు', 'రౌడీ అల్లుడు' వంటి చిత్రాలు ఉండటం విశేషం. ఈ చిత్రాల్లో మెగాస్టార్ చేసిన అల్లరి, బాడీ లాంగ్వేజ్ అప్పట్లో ఓ ఊపు ఊపాయి. మళ్ళీ అలాంటి పాత్రలే చేయాలని ఆయన ఉవ్విళ్లూరుతున్నారు.

**అనిల్ రావిపూడితో సందడి**

ప్రస్తుతం మెగాస్టార్ 'మన శంకర వరప్రసాద్ గారు' అనే చిత్రంలో నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో నయనతార కథానాయికగా నటిస్తోంది. అనిల్ రావిపూడి మార్క్ కామెడీ ఈ సినిమాలో పుష్కలంగా ఉంటుందని, వింటేజ్ మెగాస్టార్ ని ఈ చిత్రంలో చూడబోతున్నామని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. పక్కా కమర్షియల్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో చూడాలి. మెగాస్టార్ చిరంజీవి తనలోని వినోదాన్ని మళ్ళీ ప్రేక్షకులకు పంచాలని తపన పడుతుండటం చూస్తుంటే, రాబోయే రోజుల్లో ఆయన నుంచి మరింత ఫన్ డోస్ ఆశించవచ్చు. ముఖ్యంగా ఆయన కోరుకున్నట్లు 'దొంగ మొగుడు', 'రౌడీ అల్లుడు' వంటి కథలతో మళ్ళీ మ్యాజిక్ చేస్తారో లేదో కాలమే నిర్ణయించాలి.

### టీ20 ప్రపంచకప్‌నకు

# 3 జట్ల స్క్వాడ్స్ ఫిక్స్..

## దేంజరస్ టీం ఏందంటే..?



భారత్ వర్సెస్ శ్రీలంక సంయుక్తంగా నిర్వహించనున్న టీ20 ప్రపంచ కప్ 2026లో మొత్తం 20 జట్లు పోటీపడనున్నాయి. ఈ 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-1లో ఉన్న టీం ఇండియా మొదటి రౌండ్‌లో యుఎస్ఎ, నమీబియా, పాకిస్తాన్, నెదర్లాండ్స్‌తో పోటీపడుతుంది. టీ20 ప్రపంచ కప్ కోసం మూడు జట్లను ప్రకటించారు. ముందుగా, 15 మంది సభ్యులతో కూడిన టీం ఇండియా జట్టును ప్రకటించారు. ఆ తర్వాత, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు టీ20 ప్రపంచ కప్ కోసం తాత్కాలిక జట్టును ప్రకటించింది. ఇప్పుడు ఓమన్ కూడా తన టీ20 ప్రపంచ కప్ జట్టును ప్రకటించింది. దీని ప్రకారం, రాబోయే టీ20 ప్రపంచ కప్‌లో పాల్గొనే 3 జట్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి..

**భారత టీ20 జట్టు:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, వాషింగ్టన్ కీపర్ (వాషింగ్‌టన్ కీపర్), క్వింగ్టన్ కీపర్ రింకూ సింగ్.

**ఇంగ్లాండ్ టీ20 జట్టు:** హ్యారీ బ్రూక్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, టామ్ బాంటన్, జాకబ్ బెథెల్, జోస్ బట్లర్, సామ్ కర్రాన్, లియామ్ డాసన్, బెన్ డకెట్, విల్ జాక్స్, జామీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, జోష్ టోంగ్, ల్యూక్ వుడ్.

**ఓమన్ టీ20 జట్టు:** జతీందర్ సింగ్ (కెప్టెన్), వినాయక్ శుక్లా, మహ్మద్ నదీమ్, షకీల్ అహ్మద్, హమ్మద్ మీర్జా, వసీం అలీ, కరణ్ సోనోవాల్, షా ఫైసల్, నదీమ్ ఖాన్, సుఫ్యాన్ మెహమూద్, జై ఒడెదర, షఫీక్ జాన్, ఆశిష్ రమానంది, హసీన్ ఒడెదర, జితీన్. భారత్ వర్సెస్ శ్రీలంక సంయుక్తంగా నిర్వహించనున్న టీ20 ప్రపంచ కప్ ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభమవుతుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. ఈ జట్లను 4 గ్రూపులుగా విభజించారు. తదనుగుణంగా, మొదటి రౌండ్‌లో, అన్ని జట్లు 4 మ్యాచ్‌లు ఆడతాయి.

### 14 సిక్సర్లు, 9 ఫోర్లు.. 75 బంతుల్లో

# సెలెక్టర్లకు ఇచ్చిపడేసిన టీమిండియా బ్యాడ్ లక్కోడు..




విజయ్ హజారే ట్రోఫీలో ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. జైపూర్ వేదికగా గోవాతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 75 బంతుల్లోనే 157 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్సర్లు ఉండటం గమనార్హం. టీమ్ ఇండియా సెలెక్టర్లకు తన బ్యాట్‌తోనే సమాధానం చెప్పే సర్ఫరాజ్ ఖాన్ మరోసారి రెచ్చిపోయాడు. బుధవారం (డిసెంబర్ 31, 2025) గోవాతో జరిగిన విజయ్ హజారే ట్రోఫీ గ్రూప్-సి మ్యాచ్‌లో సర్ఫరాజ్ సిక్సర్ల వర్షం కురిపించాడు. అర్జున్ టెండూల్కర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గోవా జట్టుపై విరుచుకుపడి, ముంబై జట్టు భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు.జైపూర్‌లో సర్ఫరాజ్ ఊచకోత.. ముంబై, గోవా జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో సర్ఫరాజ్ ఖాన్ టీ20 తరహాలో బ్యాటింగ్ చేశాడు. కేవలం 56 బంతుల్లోనే శతకాన్ని పూర్తి చేసిన ఆయన, ఆ తర్వాత మరింత వేగంగా ఆడాడు. మొత్తం 75 బంతులు ఎదుర్కొన్న సర్ఫరాజ్, 14 భారీ సిక్సర్లు, 9 ఫోర్ల సాయంతో 157 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆయన స్ట్రైక్ రేట్ 200 కంటే ఎక్కువగా ఉండటం విశేషం.

**రికార్డుల ముంబై..**

సర్ఫరాజ్ ఖాన్ విధ్వంసానికి తోడు ముషీర్ ఖాన్ (60), హార్దిక్ తమోర్ (58) కూడా రాణించడంతో ముంబై జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 448 పరుగుల భారీ స్కోరు సాధించింది. విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలోనే ఇది నాలుగో అత్యధిక టీమ్ స్కోరుగా నమోదైంది. గత వారం అరుణాచల్ ప్రదేశ్‌పై బీహార్ చేసిన 574 పరుగుల రికార్డు తర్వాత ఈ సీజన్‌లో నమోదైన మరో భారీ స్కోరు ఇదే.

**అర్జున్ టెండూల్కర్‌పై దాడి..**

గోవా తరఫున ఆడుతున్న అర్జున్ టెండూల్కర్‌కు ఈ మ్యాచ్ చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. సర్ఫరాజ్ ఖాన్ తన ఇన్నింగ్స్‌లో అర్జున్ బౌలింగ్‌ను లక్ష్యంగా చేసుకుని భారీ షాట్లు ఆడాడు. గోవా బౌలర్లలో ఒక్కరు కూడా సర్ఫరాజ్ వేగాన్ని అడ్డుకోలేకపోయారు. న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు ముందు సర్ఫరాజ్ ఇలాంటి మెరుపు ఇన్నింగ్స్ ఆడటం సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించింది.

**సెలెక్టర్లకు బలమైన సంకేతం..**

టెస్టుల్లో ఇప్పటికే తన సత్తా చాటిన సర్ఫరాజ్, పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనూ తాను తక్కువ కాదని నిరూపించుకున్నాడు. రోహిత్ శర్మ వంటి సీనియర్లు ఈ మ్యాచ్‌కు దూరం కాగా, సర్ఫరాజ్ బాధ్యతాయుతంగా ఆడి జట్టుకు తిరుగులేని ఆధిక్యాన్ని అందించాడు. ఈ విజయంతో ముంబై జట్టు గ్రూప్-సి పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. సర్ఫరాజ్ ఖాన్ ఫామ్ చూస్తుంటే త్వరలోనే ఆయన భారత్ తరఫున వన్డే అరంగేట్రం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com